APTEL/2009/29308

స్నేహిత ఎక్స్‌ప్రెస్

నిజం దాగదు.. వార్త ఆగదు

తెలుగు దినపత్రిక

ఆదివారం 28-04- 2024

సంపుటి : 15 | సంచిక : 185 | ఎడిటర్: రాథోడ్ వినోద్ కుమార్ | పేజీలు : 8 | వెల : రూ. 4

https://expresstelugudaily.com expresstelugudaily

# తెలంగాణ లోక్‌సభ ఎన్నికల్లో కీలక పరిణామం

- కాంగ్రెస్‌కు మద్దతుగా సిపిఎం పోటీ నుంచి విరమణ
- బిజెపిని ఢీకొనేందుకు కలసి పోరాడలని నిర్ణయం
- సిఎం రేవంత్‌లో భేటీలో తమ్మినేని సీతారాం చర్చలు



హైదరాబాద్,స్నేహిత ఎక్స్‌ప్రెస్:తెలంగాణ లోక్‌సభ ఎన్నికల్లో కీలక పరిణామం చోటు చేసుకుంది. కాంగ్రెస్ పార్టీకి మద్దతివ్వాలని సీపీఎం నిర్ణయించుకుంది. సీపీఎం ముఖ్యనేతలతో రేవంత్ రెడ్డి సమావేసి అయ్యారు. పిఎం ముఖ్య నేతలు శనివారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిశారు. లోక్‌సభ స్థానాల్లో మద్దతివ్వాలని సిపిఎం నేతలను రేవంత్ రెడ్డి కోరినట్లు సీపీఎం నేత తమ్మినేని వీరభద్రం తెలిపారు. అభ్యర్థులను విరమించుకోవాలని సీఎం కోరారు.. పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు మద్దతు ఇవ్వడానికి మిగతా 2లో..

# రిజర్వేషన్ల రద్దుకు బిజెపి కుట్రలు



అన్ని కులాలకు జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు కల్పించడమే కాంగ్రెస్ పార్టీ అజెండా అని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. దేశంలో బీసీలు 50శాతానికి పైగా ఉన్నారని, జనగణన చేసి వారికి రిజర్వేషన్లు పెంచుతామని రాహుల్‌గాంధీ హామీ ఇచ్చారని గుర్తు చేశారు. ఈ దేశ రాజకీయాలను, సామాజిక, ఆర్థిక, విద్య, ఉద్యోగ, ఉపాధి అవకాశాలను ప్రభావితం చేసే అంశంపై విస్పష్టంగా మాట్లాడాలని కాంగ్రెస్ పార్టీ నిర్ణయం తీసుకుందని అన్నారు.

## పూర్తి హిందూరాజ్యంగా మార్చే కుయుక్తులు

- దామాషా ప్రకారం రిజర్వేషన్లు మా సిద్ధాంతం
- అందుకే కులగణన చేపట్టాలన్నది కాంగ్రెస్ నిర్ణయం
- 400 సీట్ల లక్ష్యం వెనక రాజ్యాంగం మార్చే కుట్ర
- మీడియా సమావేశంలో సిఎం రేవంత్

హైదరాబాద్,స్నేహిత ఎక్స్‌ప్రెస్:

అన్ని కులాలకు జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు కల్పించడమే కాంగ్రెస్ పార్టీ అజెండా అని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. దేశంలో బీసీలు 50శాతానికి పైగా ఉన్నారని, జనగణన చేసి వారికి రిజర్వేషన్లు పెంచుతామని రాహుల్‌గాంధీ హామీ ఇచ్చారని గుర్తు చేశారు. ఈ దేశ రాజకీయాలను, సామాజిక, ఆర్థిక, విద్య, ఉద్యోగ, ఉపాధి అవకాశాలను ప్రభావితం చేసే అంశంపై విస్పష్టంగా మాట్లాడాలని కాంగ్రెస్ పార్టీ మిగతా 2లో..

# దేశంలో ఉగ్రవాదం తుదముట్టించాలి

మూడోసారి మోడీనే గెలిపించాలి

పోరుబందర్ ఎన్నికల ప్రచారంలో అమిత్ షా పిలుపు



పోరుబందర్, స్నేహిత ఎక్స్‌ప్రెస్: వరుసగా మూడోసారి నరేంద్ర మోదీని భారత ప్రధానిని చేయాలని దేశ ప్రజలకు కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా పిలుపునిచ్చారు. శనివారం పోర్ బందరులో బీజేపీ అభ్యర్థి మనుశుక్ మాండవ్యాకు మద్దతుగా నిర్వహించిన ఎన్నికల ర్యాలీలో అమిత్ షా మాట్లాడారు. ముచ్చటగా మూడోసారి ప్రధానిగా నరేంద్ర మోదీ అవకాశం ఇస్తే.. ఆయన దేశంలో మిగతా 2లో..

# ప్రమాదంలో దేశ ప్రజాస్వామ్య వ్యవస్థ


మోడీ గుప్పిట్లో రాజ్యాంగ వ్యవస్థలు

ప్రజలకు స్వేచ్ఛ లేకుండా చేసే కుట్ర

మేడిగడ్డ కుంగితే కెసిఆర్ బాధ్యతారహిత వ్యాఖ్యలు

కెసిఆర్ కనుసన్నల్లోనే ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం

మాజీమంత్రి, ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఆరోపణ



వరంగల్,స్నేహిత ఎక్స్‌ప్రెస్: దేశంలో ప్రజాస్వామ్య వ్యవస్థ ప్రమాదంలో ఉందని, కేంద్రంలోని మోదీ ప్రభుత్వం ప్రజాస్వామ్యంపై దాడి చేస్తుందని మాజీమంత్రి, ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఆరోపించారు. మిగతా 8లో..

# ప్రజల గొంతుకగా మాట్లాడుతూనే ఉంటాం

భవిష్యత్తులోనూ ప్రజల కోసం కొట్లాడుతాం

తెలంగాణ భవన్‌లో పార్టీ జెండా ఆవిష్కరణలో కెటిఆర్



2లో

# దళితులు, ఆదివాసీలు, గిరిజనులపై దాడులు

దయనీయంగా బడుగు బలహీనవర్గాల బతుకులు

సిఎం జగన్‌కు షర్మిల సంచలన లేఖ



2లో

# కాంగ్రెస్‌ను ప్రజలు నమ్మేస్థితి లేదు

ఎంపి ఎన్నికల్లో బిఆర్ఎస్‌ది మూడో స్థానమే

మార్నింగ్ వాకర్స్‌తో బండి భేటీ



2లో



# ఐదేళ్ల పాలన చరిత్రలో నిలుస్తుంది

## నవరత్నాలతో పేదలకు సంక్షేమం అందించా

- 99శాతం హామీలు అమలు చేసిన ఘనత మాది
- అదే లక్ష్యంతో మరింత మేలు చేసేలా ముందుకు
- పథకాలు కొనసాగిస్తూనే మరిన్ని సంక్షేమాల అమలు
- మేనిఫెస్టో అంటూ పరమపవిత్ర గ్రంథం
- పార్టీ కార్యాలయంలో మేనిఫెస్టో విడుదల చేసిన జగన్

అమరావతి, స్నేహిత ఎక్స్‌ప్రెస్:

ఆంధ్రప్రదేశ్‌లో గత 58 నెలల కాలంలో హామీలు అమలు చేసిన తీరు చరిత్రలోనే నిలిచిపోతుందని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. ఎలాంటి సమస్యలు వచ్చినా చిరునవ్వుతో ప్రజలకు తోడుగా ఉన్నామని, ఆఖరికి కోవిడ్ లాంటి కష్టకాలంలోనూ సాకులు చెప్పకుండా సంక్షేమం అమలు చేశామని సీఎం జగన్ చెప్పారు. శనివారం ఉదయం తాడేపల్లి వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో వైఎస్సార్‌సీపీ మేనిఫెస్టో 2024ను విడుదల చేశారు. మేనిఫెస్టో అంటే పవిత్రమైన గ్రంథం. గతంలో మిగతా 8లో..

# నవరత్నాల పేరుతో నవ మోసాలు

## నేరాలు, ఘోరాల్లో జగన్‌ది పిహెచ్‌డి

- వైసీపీ అధికారంలోకి వస్తే ఏపీలో మళ్లీ అరాచకం
- బ్యాండేజి తీయడంతో బండారం బట్టబయలు
- పోలవరంతో పాటు సాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేస్తాం
- విద్యా,ఉద్యోగ రంగాలకు పెద్దపీట వేస్తాం
- నెల్లూరు ప్రచారంలో చంద్రబాబు హామీ



నెల్లూరు,స్నేహిత ఎక్స్‌ప్రెస్:

నేరాలు, ఘోరాలు, అరాచకాల్లో సీఎం జగన్ రెడ్డి పీహెచ్డీ చేశారని తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆరోపించారు. రాష్ట్రంలో దొంగలు పడ్డారని.. మనల్ని మనం కాపాడుకోవాలంటే మిగతా 8లో..

# 30వేల మంది మహిళల అదృశ్యంపై మాట్లాడరేం

- సిఎం జగన్ సారా వ్యాపారిలా వ్యవహరిస్తున్నారు
- గంజాయి విక్రయించే వాళ్లను ఉక్కుపాదంతో అణచివేస్తా
- కాకినాడ రూరల్ నియోజకవర్గం ప్రచారంలో పవన్ కళ్యాణ్

కాకినాడ, స్నేహిత ఎక్స్‌ప్రెస్: రాష్ట్రంలో 30వేల మంది మహిళలు అదృశ్యమైనా సీఎం జగన్ ఒక్కసారి కూడా స్పందించలేదని జనసేన అధినేత పవన్ కళ్యాణ్ అన్నారు. రాష్ట్రంలో ఏ మూలకు వెళ్లినా గంజాయి దొరుకుతోంది. కూటమి ప్రభుత్వం వచ్చాక గంజాయి విక్రయించే వాళ్లను ఉక్కుపాదంతో అణచివేస్తామని హెచ్చరించారు. తూర్పుగోదావరి మిగతా 8లో..

విలేకరులు కావలెను

స్నేహిత ఎక్స్‌ప్రెస్

తెలుగు దినపత్రిక

expresstelugudaily.com

Contacts

తెలంగాణ 95500 21491

ఆంధ్రప్రదేశ్ 94911 63914

ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో

ఎక్స్‌ప్రెస్ తెలుగు దినపత్రికలో పలు విభాగాల్లో పనిచేయుటకు ఉత్సాహవంతులైన స్టేట్ బ్యూరో, జిల్లా స్టాఫర్లు, నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు మండల రిపోర్టర్లు, యాడ్స్ ఏజెంట్స్ వెంటనే కావలెను. ఆసక్తి.. అనుభవం గల వారు సంప్రదించగలరు..



# రిజర్వేషన్ల రద్దుకు బిజెపి కుట్రలు

(మొదటిపేజీ తరువాయి)

నిర్ణయం తీసుకుందని అన్నారు. దేశంలో రిజర్వేషన్లు కొనసాగాలంటే కాంగ్రెస్‌కు ఓటేయాలని రేవంత్ విజ్ఞప్తి చేశారు. శనివారం జూబ్లీహిల్స్ లోని తన నివాసంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. అక్రమంగానో.. దౌర్జన్యంగానో.. 400 సీట్లు సాధించి రాజ్యాంగం ప్రాథమిక సూత్రాలపైనే దాడి చేయాలని మోదీ, అమిత్ షా కంకణ బద్దులై ఉన్నారు. ఇందులో భాగంగానే దేశం నలుమూలలా తిరుగుతూ అన్ని రకాల వ్యవస్థలు, సంస్థల్ని ఉపయోగించుకొని ముప్పేట దాడి చేస్తున్నారు. ఈ అంశాలను పరిగణనలోకి తీసుకున్న తర్వాత భాజపాపై .. కాంగ్రెస్ స్పష్టమైన ఆరోపణలు చేస్తోంది. కాంగ్రెస్ ప్రశ్నలకు ఇప్పటి వరకు నరేంద్రమోదీ, అమిత్ షా, జేపీ నడ్డా సమాధానం చెప్పలేదు. ప్రజాస్వామ్య విలువలు, విధానాలకు విరుద్ధంగా వారు వ్యవహరిస్తున్నారుని రేవంత్ మండిపడ్డారు. ఆర్ఎస్ఎస్ మనువాద విధానాన్ని అమలు చేయాలని వారిద్దరూ ప్రయత్నిస్తున్నారు. వివిధ కులాలు, వర్గాలు ఉంటే హిందువులు ఏకతాటి మీదకురారు అనేది భాజపా కుట్ర. రిజర్వేషన్లు రద్దు చేస్తే.. వేర్వేరు కులాలు, వర్గాల ప్రస్తావన లేకుండా పోతుందనేది ఆ పార్టీ ఆలోచన. వచ్చే ఏడాదికి ఆర్ఎస్ఎస్ స్థాపించి వందేళ్లు అవుతుంది. 2025 నాటికి రాజ్యాంగాన్ని మార్చి, రిజర్వేషన్లు రద్దు చేయాలనేది ఆర్ఎస్ఎస్ లక్ష్యం. రాజ్యాంగాన్ని మార్చాలంటే మూడింట రెండొంతుల మెజార్టీ అవసరం. అందుకే 400 సీట్లలో గెలిపించాలని మోదీ పదే పదే కోరుతున్నారు. భారత్‌ను రిజర్వేషన్ రహిత దేశంగా మార్చాలని మోదీ, అమిత్ షా భావిస్తున్నారని రేవంత్ ఆరోపించారు. రిజర్వేషన్ల రద్దుపై భాజపా, భారాస ఒకే విధానంతో ఉన్నాయి. ఆ రెండు పార్టీలు కుమ్మక్కు రాజకీయాలు చేస్తున్నాయి. మల్కాజిగిరిలో భాజపాను గెలిపిస్తామని నిన్న భారాస ఎమ్మెల్యే మల్లారెడ్డి అన్నారు. ఆయనపై కేటీఆర్ ఎందుకు చర్యలు తీసుకోలేదు. ఈటలను కేటీఆర్ ఎందుకు విమర్శించడం లేదని ప్రశ్నించారు. ఐదు నియోజకవర్గాల్లో భాజపాకు భారాస మద్దతు ఇస్తోందని నేను చెబుతూనే ఉన్నా. అది నిజమని నిన్న మల్లారెడ్డి మాటలతో స్పష్టమైంది. పదేళ్లపాటు కేసీఆర్ భూములు అమ్ముతుంటే ఈటల రాజేందర్ ఎప్పుడైనా మాట్లాడారా? నేను రుణమాఫీ చేస్తాను అనగానే భూములు అమ్మవద్దని ఈటల కండీషన్లు పెడతున్నారని మండిపడ్డారు. 'మోదీ, అమిత్ షా అన్ని వ్యవస్థలను వాడుకుంటున్నారు. దేశ జనాభా ఆధారంగా కాంగ్రెస్ రిజర్వేషన్లు నిర్ణయించింది. ఆర్ఎస్ఎస్ అనుకూల వర్గాలు రిజర్వేషన్లను వ్యతిరేకించాయి. రిజర్వేషన్లు ఎత్తేసే కుట్ర బీజేపీ చేస్తోందని, అయితే రాహుల్ గాంధీపై తప్పుడు ప్రచారం చేస్తున్నారు. భారత్‌ను పూర్తి హిందూదేశంగా మార్చబోతున్నారు. రాజ్యాంగాన్ని సైతం మార్చబోతున్నారు అంటూ రేవంత్ వ్యాఖ్యానించారు. ఎస్సీ, ఎస్టీ, బీసీలపై బీజేపీ సర్జికల్ స్ట్రైక్ చేస్తుంది. రాహుల్ గాంధీపై మోదీ, అమిత్ షా అసత్య ఆరోపణలు చేస్తున్నారు. తాళి పుస్తెలు గుంజుకుంటారని మోదీ లాంటి వారు ప్రచారం చేస్తున్నారు. భార్య ఆస్తి పై భర్తకు హక్కు లేదని సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చింది.. ఇలాంటి సమయంలో ఆస్తులు గుంజుకుంటారని ఆరోపణలు చేస్తున్నారు. ఆర్ఎస్ ఎస్ విధానాలను బీజేపీ అమలు చేస్తుంది. ఈస్ట్ ఇండియా కంపెనీ విధానాన్ని మోదీ,అమిత్ షా అమలు చేస్తున్నారు. రిజర్వేషన్ల రద్దుపై బీజేపీ అధిష్టానం ఎందుకు మౌనంగా ఉంటుంది. జనాభా లెక్కలు జరిగితేనే రిజర్వేషన్ల పెంపు సాధ్యం అవుతుంది.. అందుకే జనాభా లెక్కలు బీజేపీ ప్రభుత్వం చేయడం లేదని రేవంత్ వ్యాఖ్యానించారు. కిషన్‌రెడ్డి, ఈటల ఎందుకు మాట్లాడడం లేదు.. అన్ని విషయాలు మాట్లాడుతున్న కేసీఆర్ ఈ విషయం గురించి ఎందుకు స్పందించడం లేదు?. రిజర్వేషన్ల విషయంలో కేసీఆర్ తన విధానాన్ని ప్రకటించాలి. వంద రోజులకే మమ్మల్ని దిగిపోవాలని అంటున్న కేసీఆర్.. పదేళ్ల బీజేపీ ప్రభుత్వాన్ని ఎందుకు అనడం లేదని అన్నారు.



## కాంగ్రెస్‌ను ప్రజలు నమ్మేస్థితి లేదు

**కరీంనగర్,స్నేహిత ఎక్స్‌ప్రెస్:** కాంగ్రెస్ పార్టీని దేశ ప్రజలే నమ్మే పరిస్థితిలో లేరని కరీంనగర్ బీజేపీ ఎంపీ బండి సంజయ్ విమర్శించారు. మార్నింగ్ వాకర్స్‌తో అక్కడ మాట్లాడారు. మోడీకి మద్దతు ఇవ్వాలని కోరారు. బండి సంజయ్ శనివారం ఉదయాన్నే కరీంనగర్ లోని ఓ కాలేజీ గ్రౌండ్‌లో మార్నింగ్ వాక్ కి వెళ్లారు. ఈ సందర్భంగా మీడియా ప్రతినిధులతో చిట్ చాట్ చేశారు. 'దేశాన్ని అభివృద్ధి చేసే అభ్యర్థి కాంగ్రెస్ లో ఉన్నారా. కాంగ్రెస్ ను దేశం నమ్మడం లేదు. కనీసం పీఎం అభ్యర్థి ఎవరో కూడా తెలియదు. ఇక్కడ పోటీ చేస్తున్న కాంగ్రెస్, బీఆర్ఎస్ అభ్యర్థులు ఎక్కడి వారో తెలియదు. అలాంటి వారికి ఓటెలా వేస్తారు. కొండగట్టుకు, వేములవాడకు నిధులు ఇస్తాం అంటే మాజీ సీఎం కేసీఆర్ సహకరించలేదు. కేసీఆర్‌కు వినోద్ ఎందుకు లేఖ రాయలేదు. ఎంపీ ఎన్నికల్లో బీఆర్ఎస్ కు మూడో స్థానమే. కొన్ని చోట్ల ఆ పార్టీ అభ్యర్థులకు డిపాజిట్లు కూడా దక్కవు. ఎన్నికలు ఉన్నప్పుడే కేసీఆర్ అలారం పెట్టుకుని నిద్ర లేస్తారు' అని సంజయ్ అన్నారు.ఆరు గ్యారంటీలు అమలు చేస్తామని కాంగ్రెస్ మోసగించిందని కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ విమర్శించారు. వంద రోజుల్లో ఆరు గ్యారంటీలు అమలు చేస్తామన్నారని గుర్తుచేశారు. తమ మేనిఫెస్టో ఖురాన్, బైబిల్, భగవద్గీత అని చెప్పారన్నారు. గతంలో హామీలు నిలబెట్టుకోనందుకే భారాసను ప్రజలు బొందపెట్టారని దుయ్యబట్టారు. మహిళల ఖాతాల్లో రూ.2,500 జమ చేసినట్లు కాంగ్రెస్ ఆధారాలు చూపాలి. ఆసరా పింఛన్లు రూ.4 వేలు, విద్యార్థులకు భరోసా కార్డులు ఇచ్చినట్లు చూపితే పోటీ నుంచి తప్పుకోవడానికి నేను సిద్ధం. నిరూపించలేకపోతే మీరందరూ పోటీ నుంచి వైదొలుగుతారా? ఎల్లుండి(సోమవారం) వరకు నిరూపిస్తే నామినేషన్ విత్ డ్రా చేసుకుంటా. లేదంటే 15 స్థానాల్లో కాంగ్రెస్ పోటీ నుంచి విరమించుకుంటుందా?అని బండి సంజయ్ సవాల్ విసిరారు.

## దేశంలో ఉగ్రవాదం తుదముట్టించాలి

(మొదటిపేజీ తరువాయి)

నక్సలిజానికి, ఉగ్రవాదానికి చరమగీతం పాడతారన్నారు. అయితే కాశ్మీర్‌కు సంబంధించిన ఆర్టికల్ 370ని బీజేపీ రద్దు చేసిందని.. అయితే ఆ ఆర్టికల్ రద్దును కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ తీవ్రంగా వ్యతిరేకించారని అమిత్ షా ఈ సందర్భంగా గుర్తు చేశారు. కాశ్మీర్‌లో రక్త ప్రవాహం కోసమే రాహుల్ ఈ విధంగా వ్యవహరించారని అమిత్ షా ఆరోపించారు. గత అయిదేళ్లలో కాశ్మీర్‌లో ఒక్క రక్తపాత ఘటన కూడా చోటు చేసుకోలేదని అమిత్ షా ఈ సందర్భంగా ఉదాహరించారు. అలాగే దేశంలో ఉగ్రవాదం, నక్సలిజాన్ని నిర్మూలించేందుకు మోదీ పని చేస్తున్నారనీ వివరించారు. అలాగే ప్రదానిగా మన్మోహన్ సింగ్ ఉన్నప్పుడు దేశంలో ఎలా ఉంది, మోదీ ప్రధానిగా ఉన్నప్పుడు దేశంలో పరిస్థితులు ఎలా ఉన్నాయో ఓ సారి ఆలోచించాలని ప్రజలకు ఈ సందర్భంగా సూచించారు. ఇక భారత్‌లో పుల్వామా, యూరీ ఘటనలకు పాక్ దుశ్చర్యలకు పాల్పడితే.. భారత్ మాత్రం సర్జికల్ స్ట్రైక్స్ ద్వారా ఆ దేశానికి జవాబు ఇచ్చిందని ఈ సందర్భంగా అమిత్ షా గుర్తు చేశారు. అలాగే కాంగ్రెస్ పాలనలో భారత్ ఆర్థిక పరిస్థితి 11వ స్థానంలో ఉండేదని.. కానీ మోదీ ప్రధానిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత భారత్ ఆర్థిక పరిస్థితి 5వ స్థానానికి ఎగబాకిందన్నారు. అదీ కూడా కేవలం 10 ఏళ్లలోనే అని అమిత్ షా గుర్తు చేశారు. ప్రధానిగా మోదీకి మరో అవకాశం ఇస్తే.. భారతదేశాన్ని ప్రపంచంలోనే మూడో అతిపెద్ద శక్తిగా ఆవతరింప చేస్తారని.. అందుకు తాను గ్యారంటీ అని అమిత్ షా స్పష్టం చేశారు.



## తెలంగాణ లోక్‌సభ ఎన్నికల్లో కీలక పరిణామం

(మొదటిపేజీ తరువాయి)

సిద్ధంగా ఉన్నామన్నారు. బీజేపీ, ఇతర శక్తులు అడ్డుకునేందుకు కాంగ్రెస్ కు మద్దతు ఇవ్వాలని నిర్ణయించుకున్నామని.. ముఖ్యమంత్రితో పాటు ఇతర నాయకులతో చర్చించామన్నారు. భువనగిరి పార్లమెంట్‌తో పాటు ఇతర స్థానాల్లోనూ సంపూర్ణ మద్దతు ఇవ్వాలని కోరామని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. మరికొన్ని రాజకీయ ప్రతిపాదనలు కూడా వారి ముందు పెట్టామని.. బీజేపీ శక్తులను ఓడించేందుకు కాంగ్రెస్ కు మద్దతు ఇచ్చేందుకు వారు అంగీకరించారన్నారు. దేశంలోనూ ఇండియా కూటమితో కలిసి పనిచేయనున్నారని రేవంత్ గుర్తు చేశారు. ఒకట్రెండు విషయాల్లో సందిగ్ధత ఉన్నా... అధిష్టానంతో చర్చించి రేపటిలోగా ఏకాభిప్రాయానికి వస్తామన్నారు. సీపీఎం సహకారంతో భవిష్యత్ లో ముందుకెళతామని ప్రకటించారు. ఈ కలయిక రాష్ట్రంలో కాంగ్రెస్ గెలుపునకు పనిచేస్తుందని భావిస్తున్నానన్నారు. కమ్యూనిస్టుల్లో మరో పార్టీ అయిన సీపీఐ ఇప్పటికే కాంగ్రెస్ కు మద్దతు ప్రకటించింది. అసెంబ్లీ ఎన్నికల్లో సీపీఐ, కాంగ్రెస్ కలసి



పోటీ చేశాయి. అయితే సీపీఐకి ఒక్కటంటే ఒక్క స్థానమే కేటాయించారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో కొత్త గూడెం కేటాయించడంతో అక్కడ సీపీఐ గెలిచింది. కానీ తమకు కూడా ఒక్క సీటే కేటాయిస్తామని చెప్పడంతో .. సీపీఎం అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్‌తో పొత్తులు పెట్టుకోలేదు. విడిగానే పోటీ చేసింది. బలం ఉన్న చోటల్లా పోటీ చేసినా.. స్వయంగా తమ్మినేని వీరభద్రం పోటీ చేసినా ప్రయోజనం లేకపోయింది. ఎక్కడా డిపాజిట్లు కూడా రాలేదు. పార్లమెంట్ ఎన్నికల్లోనూ పోటీ చేయడానికి అభ్యర్థుల్ని ప్రకటించింది. ఆ అభ్యర్థులు నామినేషన్లు కూడా వేశారు. జాతీయ స్థాయిలో కూడా కలసి పని చేస్తున్న కాంగ్రెస్, కమ్యూనిస్టులు ఇక్కడ పోటీ చేయడం తగదని నిర్ణయించారు. అయితే సీపీఎం అభ్యర్థుల వల్ల కాంగ్రెస్ అభ్యర్థులకు ఎంతో కొంత నష్టం జరుగుతుందన్న భావనతో జాతీయ స్థాయిలో కాంగ్రెస్ పార్టీతో కలసి పని చేస్తున్న కమ్యూనిస్టులతో మాట్లాడాలని నిర్ణయించుకన్నారు. అందుకే తమ్మినేని వీరభద్రంను సిఎం రేవంత్ చర్చలకు ఆహ్వానించి నట్లుగా తెలుస్తోంది. ఉమ్మడి నల్లగొండ, ఖమ్మం జిల్లాల్లో కొంత ఓటు బ్యాంక్ ఉన్న సీపీఎం వల్ల కాంగ్రెస్ పార్టీకి కొంత మేర ఓట్లు కలిసి వచ్చే అవకాశాలు ఉన్నాయి.

## ప్రజల గొంతుకగా మాట్లాడుతూనే ఉంటాం

**హైదరాబాద్, స్నేహిత ఎక్స్‌ప్రెస్:** విజయాలకు పొంగిపోము, అపజయాలకు కృంగిపోమనేలా తమ ప్రస్థానం సాగుతుందని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కెటిఆర్ అన్నారు. భవిష్యత్తులోనూ ప్రజల కోసం మాట్లాడుతూనే ఉంటాం.. కొట్లాడుతూనే ఉంటామని స్పష్టం చేశారు. తెలంగాణకు ఒక గొంతుక ఉండటం అవసరమని, తెలంగాణకంటూ ఉన్న ఒక ఇంటి పార్టీ బీఆర్ఎస్ అని వెల్లడించారు. తెలంగాణకు స్వీయ రాజకీయ అస్తిత్వమే శ్రీరామరక్ష అన్న జయశంకర్ సార్ మాటలు ఎప్పటికీ వాస్తవంగా నిలుస్తాయన్నారు.పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఆయన మాట్లాడారు. 2001లో ఉన్న శూన్యం లాంటి వాతావరణంలో తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం బీఆర్ఎస్‌ను కేసీఆర్ ఏర్పాటు చేశారని పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. కేసీఆర్ నడిపిన తెలంగాణ ఉద్యమం దేశంలోని అనేక రాష్ట్రాలకు, పార్లమెంటరీ ప్రజాస్వామ్యంలో ప్రజాస్వామిక ఉద్యమాలకు ఒక దిక్సూచిగా, ఆదర్శంగా నిలిచిందని చెప్పారు. బీఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా హైదరాబాద్ తెలంగాణ భవన్‌లో పార్టీ జెండాను కేటీఆర్ ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ.. తెలంగాణ ప్రజల సహకారంతోనే రాష్ట్రం సహకారమయిందని, పార్టీ తరఫున ఏమిచ్చినా వారి రుణం తీర్చుకోలేమన్నారు. సమైక్యవాద శక్తుల కుట్రలను ఛేదించి తెలంగాణ ప్రజల గొంతుకను అన్ని చట్టసభల్లో టీఆర్ఎస్ (బీఆర్ఎస్) వినిపించిందని చెప్పారు. సాధించుకున్న తెలంగాణకు సరైన నాయకత్వం కేసీఆర్‌దే అని 2014లో తమ పార్టీకి ప్రజలు అవకాశం ఇచ్చారని చెప్పారు. తొమ్మిదిన్నర సంవత్సరాల పరిపాలనలో దేశంలోనే తెలంగాణ రాష్ట్రాన్ని అగ్రస్థానంలో నిలిపేందుకు, అన్ని రంగాలలో అభివృద్ధి చేసేందుకు అహర్నిశలు కృషి చేశామని వెల్లడించారు. తెలంగాణలో సాధించిన ప్రగతిని ఇతర ప్రాంతాలకు విస్తరించాలన్న ఒక సదుద్దేశంతో పార్టీ పేరును భారత రాష్ట్ర సమితిగా మార్చి జాతీయ పార్టీగా రూపాంతరం చెందిందని తెలిపారు. మహారాష్ట్ర, కర్ణాటక, ఒరిస్సా వంటి రాష్ట్రాల్లో బీఆర్ఎస్‌కు అద్భుతమైన స్పందన లభించిందని వెల్లడించారు. అయితే దురదృష్టవశాత్తు తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో అనుకూల ఫలితాలు రాలేదని చెప్పారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ తలపెట్టిన ఏ పనినైనా వదలకుండా ముందుకు తీసుకుపోయిన చరిత్ర గత రెండున్నర దశాబ్దాలలో ప్రజలందరికీ తెలుసన్నారు. బోధించు, సమీకరించి, పోరాడు అనే అంబేద్కర్ ఆలోచన విధానాన్ని ఒంటపట్టించుకుని ముందుకు నడుస్తున్న పార్టీ బీఆర్ఎస్ అని వెల్లడించారు. పార్టీ శ్రేణులు, కార్యకర్తలందరికీ, తమకు మద్దతుగా నిలబడిన తెలంగాణ ప్రజలందరికీ ధన్యవాదాలు తెలిపారు. తెలంగాణ ప్రజల కోసం, వారి ఆకాంక్షల కోసం పోరాడిన గులాబీ దండుకు, ప్రాణాలు అర్పించి తెలంగాణ ఉద్యమం కోసం పోరాడిన వందలాదిమంది తెలంగాణ అమరవీరులకు పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. తెలంగాణ ప్రజలందరికీ రుణపడి ఉంటామని, కేసీఆర్ చూపిస్తున్న బాటలో మరోసారి పూనరంకితం అవుతామని స్పష్టం చేశారు.



## దళితులు, ఆదివాసీలు, గిరిజనులపై దాడులు

**అమరావతి, స్నేహిత ఎక్స్‌ప్రెస్:** ఆంధ్రప్రదేశ్‌లో దళితులు, ఆదివాసీలు, గిరిజనులపై దాడులు విపరీతంగా జరుగుతున్నా చర్యలు లేవని పీసీసీ చీఫ్ వైఎస్ షర్మిల మండిపడ్డారు. ఘనత వహించిన మీ ఏలుబడిలో బడుగు బలహీనవర్గాల బతుకులు దయనీయంగా మారాయని, జీవన ప్రమాణాలు కూడా అధ్వానంగా ఉన్నాయన్నారు. ఈ మేరకు రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌కు సంచలన లేఖ రాశారు. ఇదీ నీ పాలన అంటూ జగన్ పాలనా తీరుపై తీవ్ర విమర్శలు గుప్పించారు. రాష్ట్రంలో బలహీనవర్గాల జీవన ప్రమాణాలు అత్యంత దారుణంగా ఉన్నాయన్నారు. శనివారం నాడు ఈ మేరకు ఆమె లేఖ రాశారు. వారికి రాజ్యాంగపరంగా దక్కాల్సిన హక్కులకు కూడా దిక్కులేని పరిస్థితి మీ పాలనలో ఎదురవుతోంది. నిధులు దారి మళ్లించి బ్జడెట్ పరంగా 'ఉప ప్రణాళిక'ని మంట గలిపారు. మీరొచ్చేదాకా కొనసాగుతున్న 28 పథకాలు, కార్యక్రమాలను నిర్దయగా, నిర్లక్ష్యంగా నిలిపివేశారు. దేశంలో ఎక్కడా లేని విధంగా ఏపీలో దళితులు, ఆదివాసీలు, గిరిజనులపై దాడులు జరుగుతున్నా.. దాష్టీకాలు పెరుగుతున్నా పట్టనట్లే ఉన్నారు. వాటిని నివారించి వారిని కాపాడే నిర్దిష్ట చర్యలు లేవు. ప్రధానంగా వారికి రక్షణ లేదు. పైగా, ఇలా దాడులు దౌర్జన్యాలకు తెగబడుతున్న వారిలో ఎక్కువమంది మీ పార్టీకి చెందిన పెత్తందార్లు, మోతుబర్లు, రౌడీ మూకలే! ఉన్నారు.' అంటూ జగన్ పాలనా తీరుపై షర్మిల ధ్వజమెత్తారు.ఎక్కడ అవకాశం దొరికినా.. వేదికెక్కి ప్రసంగించినా 'నా ఎస్సీలు, నా ఎస్టీలు' అంటూనే వారిని వంచించారు. మేలు చేయకపోగా కీడు చేస్తున్నారు. దళితులపై చేసిన దాష్టీకాలకు, నేడు కోర్టులో శిక్షపడ్డా ఆయనను అందలం ఎక్కించాలని సిగ్గు, సంస్కారం వదిలేసినా మీ నాయకత్వానికే చెల్లుతుంది. ఇప్పుడు కూడా మీ పార్టీలోని దళిత నాయకులు, ఏరుదాటి తెప్పతగలేసే మీ బరితెగించిన వాలకాన్ని తట్టుకోలేక ఎలా బయటకు వస్తున్నారో వేరే చెప్పాలా ముఖ్యమంత్రిగారు!' అంటూ జగన్ తీరుపై నిప్పులు చెరిగారు షర్మిల. పేదలు పెత్తందార్లకు మధ్య క్లాస్ వార్' అంటూనే కడు పేదలైన ఎస్సీ ఎస్టీలు కోలుకోలేని విధంగా మీరు దెబ్బతీశారు. ఇంత అన్యాయమా? అన్ని విధాలా అన్యాయానికి గురవుతున్న ఎస్సీ ఎస్టీలకు సత్వరం విముక్తి కలిగించండి! 'కన్న తల్లే దయ్యమైతే తొట్టెల కట్టే స్థలం లేదన్న' సామెత చందంగా.. ప్రభుత్వమే పగబట్టినట్టుండటం.. దళిత గిరిజన వర్గాల వంచనకు నిలువెత్తు నిదర్శనం. ఎస్సీ, ఎస్టీ వర్గాలకు జరిగిన అన్యాయానికి క్షమాపణలు కోరండి. ఇకపై ఏ వివక్షా లేకుండా, తప్పులు జరగకుండా జాగ్రత్తలు తీసుకుంటామని మాటివ్వండి. వారి అభ్యున్నతికి అవసరమైన అన్ని చర్యల్ని తక్షణం చేపట్టండి. బాధ్యత కలిగిన రాజకీయ పక్షంగా కాంగ్రెస్ పార్టీ తరపున ఇదే మా డిమాండ్!' అని లేఖలో తనదైన శైలిలో జగన్‌పై విరుచుకుపడ్డారు.

# భారత కార్మిక సంఘాల సమైక్య ఐఎఫ్ టియు

- తెలంగాణా రాష్ట్ర నాయకులు ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి ఐ.వెంకన్న



**కూసుమంచి,స్నేహిత ఎక్స్ ప్రెస్:** శనివారం నాడు పోచారం లో జరిగిన ఐఎఫ్ టీయు,కార్యక్రమంలో రాబోయే మేడే సందర్భంగా కార్మికులను ఉద్దేశించి మాట్లాడుతున్న ఐ.వెంకన్న మూడో వసారి అధికారంలోకి రావాలనే ప్రయత్నం చేస్తున్న బిజెపి నాయకత్వానికి కార్మిక సంఘం తరపున బీజేపీ ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్న కార్మిక నాయకులు ఐ వెంకన్న మాట్లాడుతూ..దేశంలో ఏమి మిగిలిచ్చారు.మతోన్మాదం మాదం కులోమాదం తప్ప ప్రజలకు ఏమన్నా ఒరిగిందని చెప్పేసి 20 ప్రశ్నలు సంధించారు ఈ ప్రశ్నలకు సమాధానం ప్రభుత్వం చెప్పాలని డిమాండ్ చేస్తున్నారు.

**కార్మిక వర్గం తరపున బీజేపీ కి 20 ప్రశ్నలు ?**

తెలిస్తే జవాబు చెప్పగలరు

(1) వంద స్మార్ట్ సిటీలు ఏవి?
(2)నోట్ల రద్దుతో ఎవరికి లాభ మైంది?
(3) రూ.15 లక్షలు ఎవరికి పంచారు?
(4) కాశ్మీర్ లో ఎంతమంది పండితులకు పునరావాసం కల్పించారు?
(5) బుల్లెట్ ట్రైన్స్ ఏమైనవి?
(6) అధికారంలోకి వచ్చిన తర్వాత ఎన్ని కోట్ల ఉద్యోగాలు కల్పించారు ?
(7)జీడీపీ పెరిగిందా తరిగిందా ?
(8) బ్లాక్ మనీ ఎప్పటివరకు భారత్ కు తిరిగి తెస్తారు?
(9) రైతులకు రైతు చట్టాలు వద్దంటే బలవంతంగా ఎందుకు తెచ్చారుమళ్ళీ రద్దు చేసుకున్నారు ? 750 మంది రైతుల ప్రాణాలను ఎందుకు బలి గొన్నారు ?వారి ప్రాణాలను తిరిగి తెచ్చిస్తారా ?
(10) కరోనా ప్యాకేజీ 20?లక్షలకోట్లు ఎవరికి పంచారు ?
పీఎం కేర్ ఫండ్స్ కు లెక్కలు ఏవి ?
(11)2022 కల్లా రైతుల ఆదాయం రెట్టింపు చెస్తామన్నారు అయ్యిందా ?
(12) దేశం యొక్క అప్పు ఎందుకు పెరుగుతోంది ? ఆ అప్పు ఎవరి కోసం చేశారు ? ఎవరికి ఇచ్చారు ?
(13) ఎన్ని ఎయిమ్స్ ఆసుపత్రులను కట్టారు ?
(14) ఎన్ని విమానాశ్రయాలు కట్టారు?
(15) అమెరికా ప్రెసిడెంట్ బిడేన్ ప్రమాణ స్వీకారానికి మీకు ఎందుకు ఆహ్వానం లేదు ?
(16) ఎన్నికల టైంలోనే ఎందుకు మత ఘర్షనలు జరుగుతాయి ? దేశ సైనికులు ప్రాణాలు కోల్పోతున్నారు?(17) గంగా నదిని ఎంతవరకు శుద్ధి చేశారు ?
(18) గంగానది పై వాటర్ వే ఎంత వరకు వచ్చింది?
(19) హిందువులైన 70 కోట్ల మంది ఓబీసీ ల కుల గణన ఎందుకు చేయరు ? బీసీ లంటే మీకు ప్రేమనా? ద్వేషామా?
(20) చివరిది అభివృద్ధే జరిగుంటే ఇన్ని ర్యాలీలు ఇంత ఖర్చు ఎందుకు చేస్తూన్నారు!! ?
బీజేపీ హటావో దేశ్ బచావో....



## మైనార్టీ సోదరుల ఓట్లు భాజాపా వైపే

- జిల్లా భాజపా మైనార్టీ అధ్యక్షుడు జహీర్ అబ్బాస్



**తాండూరు,స్నేహిత ఎక్స్ ప్రెస్:** దేశ మైనార్టీ సోదరులందరూ నేడు భాజపా వైపే చూస్తున్నారని దేశ ప్రధానిగా మరోసారి ప్రధాని మోదీ నాయకత్వాన్ని బలపరిచేందుకు యావత్ దేశ మైనారిటీ సోదరులు కంకణ బద్ధులయ్యారని వికారాబాద్ జిల్లా మైనార్టీ భాజపా అధ్యక్షుడు జహీర్ అబ్బాస్ అన్నారు.గడపగడపకు బిజెపి కార్యక్రమంలో భాగంగా తాండూరు పట్టణంలోని గుమాస్తా నగర్ లో నిర్వహించడం జరిగింది. పలువురు భాజపా నాయకులు కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు.భారతీయ జనతా పార్టీ ఎంపీ అభ్యర్థి కుండా విశ్వేశ్వర్ రెడ్డికి ఓటు వేసి కమలం పువ్వు గుర్తు ను భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రతి గడపకు తిరిగి విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ఇట్టి కార్యక్రమానికి సీనియర్ నాయకులు గాజుల శాంత్ కుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి కృష్ణ ముదిరాజ్,వీరన్న,రామచందర్, బూత్ అధ్యక్షులు గాజుల శివకుమార్ శివశన్నప్ప,బీజేవైఎం నాయకులు కిరణ్ ముదిరాజ్, సంజు,బూత్ స్థాయి అధ్యక్షులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.


## ఇంటి స్థల విషయంలో అన్నదమ్ముల పంచాయతీ

- అన్న చేయ్యి విరగొట్టిన తమ్ముడు
- కేసు నమోదు దర్యాప్తు చేస్తున్న ఎస్ఐ



**కూసుమంచి,స్నేహిత ఎక్స్ ప్రెస్:** ఖమ్మం జిల్లా కూసుమంచి మండలం తురకగూడెం గ్రామానికి చెందిన అన్నదమ్ముల మధ్య ఇంటి స్థల విషయములో నిత్యం తగదాలు జరుగుతున్నాయి.ఈ తగదాలలో గురువారము అన్నదమ్ములు కొమ్ము నాగరాజు,కొమ్ము వెంకటేశ్వర్లు మధ్య గొడవ జరిగింది.నాగరాజు, మరియు భార్య ప్రమీల కర్రతో వెంకటేశ్వర్లు ను బలంగా కొట్టడంతో చెయ్యి విరిగింది.జిల్లా ప్రభుత్వ హాస్పిటల్ లో చికిత్స జరిగింది. దీనిపై వెంకటేశ్వర్లు కుటుంబ సభ్యులు అయినా కొమ్ము సత్యవతి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఖమ్మం డిసిసిబి డైరెక్టర్



**పాలేరు,స్నేహిత ఎక్స్ ప్రెస్:** పాలేరు నియోజకవర్గం తిరుమలయపాలెం మండలం సుద్దవాగు తండ గ్రామపంచాయతీ చెందిన బానోతు భాష - పున్నమ్మలకు కుమారుడు శ్రీనివాస్ వివాహ వేడుకల్లో పిఎసిఎస్ చైర్మన్ ఖమ్మం జిల్లా డీసీసీబీ డైరెక్టర్ చావా వేణు సుద్దవాగు తండాలో జరుగుతున్న వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులు బానోతు శ్రీను - అనూషమరియు బానోతు నవీన్ లను ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో చంద్రుతండా తాజా మాజీ సర్పంచ్ బోడ మంచ నాయక్,మరియు తిరుమలయపాలెం బిఆర్ఎస్ పార్టీ ఉపాధ్యక్షులు ఆర్మీ రవి,మండల నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## సరిహద్దు చెక్ పోస్ట్ వద్ద నేలకొండపల్లి ఎస్ఐ ముమ్మర తనికి

- మండుటీ ఎండలో ఎన్నికల కోడ్ ఆధీనంలో పనిచేస్తున్న ప్రభుత్వ అధికారుల



**పాలేరు,స్నేహిత ఎక్స్ ప్రెస్:** పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో ఖమ్మం సూర్యాపేట సరిహద్దు చేక్ పోస్ట్ దగ్గర ప్రభుత్వ అధికారులు వచ్చే పోయె వాహనాలను తనిఖీ చేస్తున్న పోలీసు అధికారులు మండుటెండలని సహితం లెక్క చేయకుండా పోలీసు అధికారులు ముమ్మర తనిఖీ చేస్తున్నారు.ఈ కార్యక్రమంలో కూసుమంచి పోలీసులు భార్గవ్,గోపి కృష్ణ,ఆర్ఐ శ్రీశైలం,పాల్గొన్నారు.

## కాంగ్రెస్ లో చేరిన మాజీ సర్పంచులు



**రాయికల్,స్నేహిత ఎక్స్ ప్రెస్:** భూపతిపూర్, ఇటిక్యాల,మైతాపూర్, గ్రామాల మాజీ సర్పంచ్ లు కాంగ్రెస్ పార్టీలో చేరారు.ఈ సందర్బంగా వారికీ కండువా కప్పి పార్టీ లోకి అహ్వానించి ఏంపీ అభ్యర్థి జీవన్ రెడ్డి..రాయికల్ మండలం ఇటిక్యాల మాజీ సర్పంచ్ సామల్ల లావణ్య వేణు,మైతాపూర్ మాజీ సర్పంచ్ ఎండీ.అజారొద్దిన్,భూపతిపూర్ మాజీ సర్పంచ్ జక్కుల చంద్రశేకర్ తో పాటు నాయకులు మేర శ్రీనివాస్,మర్రిపెల్లి ఖాసిం అనంతుల సుమన్ శనివారం నిజామాబాద్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తాటిపర్తి జీవన్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీ లో చేరారు.ఈ సందర్బంగా జీవన్ రెడ్డి మాట్లాడుతూ..రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో సమష్టిగా కాంగ్రెస్ పార్టీ విజయానికి కృషి చేయాలని దిశా నిర్దేశం చేశారు.

## యాత్రలో పాల్గొన్న ఎమ్మెల్యే

**రాయికల్,స్నేహిత ఎక్స్ ప్రెస్:** రాయికల్ రిపోర్టర్ శ్రీకర్ తల్లి నాగమల్ల ఉమ అనారోగ్యంతో మరణించగా వారి అంతిమ యాత్ర లో పాల్గొని వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపిన జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్,వీరి వెంట మాజీ సర్పంచ్ స్వప్న వెంకటేశ్వర రెడ్డి,ఎంపీటీసీ దొంతి నాగరాజు,మండల కో ఆప్షన్ సభ్యులు ముకీద్ నాయకులు ఎలిగేటి అనిల్, అచ్యుత్ రావు,గ్రామ బిఆర్ఎస్ నాయకులు,తదితరులు ఉన్నారు.



## జహీరాబాద్ లో బీజేపీ గెలుపు ఖాయం

- మోదీపై నమ్మకంతోనే బీజేపీలో చేరికలు
- బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు యెండల లక్ష్మీ నారాయణ



**కోటగిరి,స్నేహిత ఎక్స్ ప్రెస్:** జహీరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గంలో బిజెపి పార్టీ గెలుపు ఖాయమని బిజెపి పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు,బాన్సువాడ నియోజకవర్గం బిజెపి పార్టీ ఇంచార్జ్ యెండల లక్ష్మీనారాయణ ధీమా వ్యక్తం చేశారు.శనివారం కోటగిరి మండలం బస్వాపూర్ గ్రామం నుండి 20 మంది యువకులు యెండల లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో బిజెపిలో చేరారు. కోటగిరి మండల బిజెపి పార్టీ కార్యాలయంలో పార్టీలో చేరిన వారికి ఎండల పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..భారతదేశంలో నరేంద్ర మోడీ మరోసారి ప్రధాన మంత్రి అవ్వడం ఖాయమని జహీరాబాద్ లో బిజెపి పార్టీ ఎంపీ అభ్యర్థి బీబీ పాటిల్ భారీ మెజారిటీతో గెలవబోతున్నారని ఆశ భావం వ్యక్తం చేశారు. భారతదేశాన్ని విశ్వగురువుగా నిలిపిన నరేంద్ర మోడీ భవిష్యత్తులో దేశాన్ని మరింత ఉన్నత స్థితికి చేరుస్తాడని నమ్మకంతోనే భారత దేశ ప్రజలు నరేంద్ర మోడీకి మద్దతు ఇస్తున్నారని చెప్పారు.మోడీపై నమ్మకంతోనే బిజెపి పార్టీలోకి భారీగా చేరికలు జరుగుతున్నాయన్నారు. ప్రజలందరూ జహీరాబాద్ ఎంపీగా బీబీ పాటిల్ ను భారీ మెజారిటీతో గెలిపించి నరేంద్ర మోడీకి కానుక ఇవ్వనున్నట్లు చెప్పారు.ఎంపీ ఎలక్షన్లో ప్రతి ఒక్కరు బిజెపికి ఓటేయాలని సంకల్పంతో ఉన్నారని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు దొరబాబు సీనియర్ బిజెపి నాయకులు పుల్లేల మోహన్రావు, కోటగిరి మండల బిజెపి అధ్యక్షుడు ఏముల నవీన్,రామేశ్వర్,సంజు , నితిన్ కళ్యాణ్,దత్త,ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## చేవెళ్ల గడ్డపై రంజిత్ రెడ్డి గెలుపు ఖాయం








- బంట్వారంలో దుమ్ము రేపిన బైక్ ర్యాలీ
- హస్తాన్ని గెలిపిస్తే ఐదేండ్లు సేవకులమావుతం
- మత రాజకీయ పార్టీలకు బుద్ధి చెప్పండి

**బంట్వారం,స్నేహిత ఎక్స్ ప్రెస్:** చేవెళ్ల గడ్డపై రంజిత్ రెడ్డి గెలుపు ఖాయమని స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ అన్నారు.ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం నాడు బంట్వారం మండల కేంద్రంలోని బహిరంగ సభ నిర్వహించారు.ఈ సందర్భంగా స్పీకర్ ప్రసాద్ కుమార్ మాట్లాడుతూ..గత కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చామన్నారు, 100 రోజుల్లోనే 6 గ్యారెంటీ పథకాలు అమలు చేశామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని వర్గాల అభ్యున్నతికి కృషి చేస్తుందన్నారు, బిజెపి బీఆర్ఎస్ నాయకులు పనిగట్టుకుని కాంగ్రెస్ ప్రభుత్వం పై అసత్య ప్రచారం చేస్తున్నారని అలాంటి వారి మాటలు నమ్మవద్దని అన్నారు.అనంతరం చేవెళ్ల కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి రంజిత్ రెడ్డి మాట్లాడుతూ..బిజెపి మతం పేరుతో గుడిల పేరుతో రాజకీయాలు చేస్తోందన్నారు.వాటి పేరు చెప్పి ఓట్లు అడిగే పార్టీలను నమ్మరాదన్నారు.బిజెపి ప్రభుత్వంలో నిరుద్యోగం పెరిగిందని విమర్శించారు. పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపి పార్టీకి బుద్ధి చెప్పాలన్నారు.ఈ కార్యక్రమంలో జడ్పిటిసి సంతోషా రాజు,ఎంపీపీ ప్రభాకర్,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పోచారం వెంకటేశం, కొటపల్లి మండల అధ్యక్షులు నార్సింగ్ నాయక్,ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు కోటపల్లి రాజు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, పురుషోత్తం రెడ్డి,నరసింహారెడ్డి,ఎన్ నర్సింలు,పి.యాదగిరి,యువ నాయకులు సుధాకర్,శంకర్, రమేష్,బాల్ రాజ్,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ హయాంలోనే అభివృద్ధి సాధ్యం

- కాంగ్రెస్ అభ్యర్థిని అధిక మెజార్టీతో గెలిపించండి
- కాంగ్రెస్ నాయకులు శ్రీను నాయక్



**కారేపల్లి,స్నేహిత ఎక్స్ ప్రెస్:** ఖమ్మం పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి రామ సహాయం రఘురామరెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని సింగరేణి మండల కాంగ్రెస్ నాయకులు శ్రీను నాయక్ అన్నారు. శనివారం సింగరేణి గ్రామంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ 100 రోజులలో ఐదు గ్యారంటీలను అమలు చేసిన ఘనత ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ చరిత్రలో కేవలం కాంగ్రెస్ పార్టీకి దక్కుతుందన్నారు.రాబోయే కాలంలో దేశ ప్రజలందరూ సుభిక్షంగా ఉంటూ రాష్ట్రానికి కేంద్రం నిధులు తీసుకొని రావాలంటే తప్పనిసరిగా పార్లమెంట్ స్థానానికి పోటీ చేసే కాంగ్రెస్ అభ్యర్థి గెలవాల్సిన అవసరం ఉందన్నారు. కాంగ్రెస్ హయాంలోనే అభివృద్ధి చెందింది అన్నారు. సంస్కరణలకు మారుపేరుగా కాంగ్రెస్ ప్రభుత్వం పాలన సాగించిందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో నియంత పాలన చరమగీతం పాడిన కాంగ్రెస్ కేంద్రంలో సైతం రాహుల్ గాంధీని ప్రధానిని చేసేదిశగా ప్రతి కార్యకర్త కృషి చేయాలన్నారు .కాంగ్రెస్ అభ్యర్థిగా ప్రకటించడంతోటే ప్రజల్లో నూతన ఉత్సాహం వెలువడిందన్నారు. కార్యకర్తలు సైతం శక్తి వంచన లేకుండా పూర్తిస్థాయిలో పనిచేసే అత్యధిక మెజారిటీని రఘురామరెడ్డికి దక్కేల పని చేయాలని కోరారు.



## విద్యుద్ఘాతంతో మూడు ఆవులు మృతి

- విద్యుత్ శాఖ నిర్లక్ష్యంతోనే ఘటన
- బాధితుల ఆరోపణ

**కారేపల్లి,స్నేహిత ఎక్స్ ప్రెస్:** విద్యుత్ శాఖ అధికారుల నిర్లక్ష్యానికి నోరులేని మూగజీవాలు బలయ్యాయి.సింగరేణి మండల పరిధిలోని సూర్య తండా గ్రామానికి చెందిన భానోత్ రామ్ చంద్,బాదావత్ హనుమాన్,బానోత్ మోతిలాల్ లకు చెందిన మూడు ఆవులు ఇదే గ్రామానికి చెందిన బానోతు లక్ష్మణ్ పొలంలో నేలపై ఉన్న విద్యుత్ తీగల కు తగిలి మృత్యువాతపడ్డాయి.శనివారం ఉదయం మేత కోసం వెళ్లిన ఆవులు ఒకదాని వెంట ఒకటి నేలపై ఉన్న విద్యుత్ తీగలు తగలడంతో అక్కడికక్కడే కుప్పకూలి చనిపోయాయి.ఇటీవల కురిసిన వర్షాలకు తీవ్ర గాలి దుమారం తోడవడంతో ఎక్కడికి అక్కడ విద్యుత్ స్తంభాలు ధ్వంసం అయ్యాయి.ఈ నేపథ్యంలో సూర్య తండాలో వ్యవసాయ భూములలో సైతం అనేక విద్యుత్ స్తంభాలు నేలకొరిగాయి.విద్యుత్ తీగలకుండా విద్యుత్ ప్రవహిస్తుండడంతో మూడు ఆవులు మృతి చెందాయి. ఒక్కొక్క ఆవు విలువ 40 వేల వరకు ఉంటుందని బాధిత రైతులు బోరున విలపిస్తూ విద్యుత్ శాఖ నిర్లక్ష్యంతోనే ఈ ఘటన జరిగిందని పేర్కొంటున్నారు.సత్వరమే విద్యుత్ తీగలు మరమ్మత్తులు చేసి నష్టపోయిన తమకు పరిహారం చెల్లించాలని బాధిత రైతులు డిమాండ్ చేస్తున్నారు.ఈ విషయమై ఏఈ.విజయ్ కుమార్ ను వివరణ కోరగా విద్యుత్ ఇన్సులేటర్లు పగిలి విద్యుత్ తీగలు నేలపై వాలగా ఈ సంఘటన జరిగిందని, ఇన్సులేటర్లను సరిచేసి పూర్తి మరమ్మతులను చేపట్టామని ఏఈ తెలిపారు.

## రైతు సోదరులు పంట అవశేషాలు తగలబెట్టవద్దు

- వ్యవసాయ అధికారి వాణీ

**కూసుమంచి,స్నేహిత ఎక్స్ ప్రెస్:** శనివారం నాడు మల్లాయిగూడెం గ్రామంలోని వరి పంట అవశేషాలను తగలబెట్టిన పంట క్షేత్రాలను మండల వ్యవసాయ అధికారి రామడుగు వాణి సందర్శించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ..రైతులు పంట కోతలు పూర్తయిన తర్వాత మిగిలిన అవశేషాలను అక్కడక్కడ తగలబెట్టడం గమనించడం జరిగిందనీ,ఈ విధంగా చేయడం వలన భూమిలో ఉన్న ఉపయోగకరమైన సూక్ష్మజీవులు చనిపోవడమే కాకుండా సేంద్రియ కర్బనం కూడా దెబ్బతింటుందని తెలియజేశారు.ఈ విధంగా తగలబెట్టడం ద్వారా వాతావరణ కాలుష్యం పెరగడంతోపాటు భూమి యొక్క భౌతిక స్థితి కూడా దెబ్బతింటుంది.కావున రైతు సోదరులు పంట అవశేషాలు తగలబెట్టకుండ భూమిలో కలియదున్నాలి..ఇలా చేయటం వలన భూమిలొ సేంద్రియ పదార్థం పెరిగి నేల గుళ్ళబారుతుంది. వరి పంటలో ఒక ఎకరంలోని పంట అవశేషాలను నేలలో కలియదున్నడం ద్వారా 36.8% కార్బన్,నత్రజని 1% ,భాస్వరం 0.06% భూమిలో కలుస్తుంది. అదే విధంగా ఒక ఎకరంలోని వరి పంట అవశేషాలను కాల్చడం ద్వారా 920-1380 కేజీల సేంద్రియ కర్బనం,25-3 7.5 కేజీల నత్రజని,1.5 -2.25 కేజీల భాస్వరం ,62.5-93.75 కేజీల పొటాష్ గాలిలో కలిసిపోతుందని తెలియజేశారు. కావున రైతులు పంట అవశేషాలను తగలబెట్టకుండా భూమిలో కలియదున్నాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయధికారి రామడుగు వాణి, రైతులు పాల్గొన్నారు.



# అన్నా..! ఓ ఓటరన్నా..!

అన్నా..! ఓ ఓటరన్నా..!
నీ చేతిలో ఉన్నది ఓటు...
కాదు...అది వజ్రవైడూర్యాలకన్నా

కోహినూర్ వజ్రం కన్నా విలువైనది
అన్నా..! ఓ ఓటరన్నా..!
నీ చేతిలో ఉన్నది ఓటు...

కాదు...అది ఒక వజ్రాయుధం...
అది అత్యంత శక్తివంతమైనది...
అన్నా..! ఓ ఓటరన్నా..!

నీ చేతిలో ఉన్నది ఓటు...
కాదు...అది అంబేద్కర్
నీకందించిన ఒక గండ్రగొడ్డలి...

నేతల తలల్ని తలరాతల్ని మార్చవచ్చు
అన్నా..! ఓ ఓటరన్నా..!
నీ చేతిలో ఉన్నది ఓటు...

కాదు...అది ఒక మంత్రదండం...
బ్రహ్మ రహస్యంగా వ్రాసిన
రాజకీయ నాయకుల జాతకాలను

ఒక్కరాత్రిలో తారుమారు చేయవచ్చు
అన్నా..! ఓ ఓటరన్నా..!
నీకు నచ్చిన వారికే


"అధికార పీఠం"... దక్కాలి
నీ సమస్యలు పరిష్కారం కావాలి
రామరాజ్యం...రావాలి

ప్రజాస్వామ్యం...వర్థిల్లాలి
ప్రతి ఓటరు రాజై మీసం రువ్వాలి
అన్నా..! ఓ ఓటరన్నా..!

పచ్చని నోటు...నీ నీతినిజాయితీని
"కాటు వేసే కాలసర్పం"...కారాదు.
ఏ మందుకో ఏ మటన్ బిర్యానీకో

ఆశపడి ఓటును...అమ్ముకోకు...
ఐదేళ్లు బానిసవై....బ్రతకబోకు...
అన్నా..! ఓ ఓటరన్నా..!

విజ్ఞత ప్రదర్శించు...ప్రజాసేవకే
ప్రాణాలర్పించే ప్రజానాయకుల్ని ఎన్నుకో
నీవు ఓడరాదు..! నీ ఓటు ఓడిపోరాదు..!



రచన.
"కవి రత్న"
"సహస్ర కవి భూషణ్"
పోలయ్య కూకట్లపల్లి
అత్తాపూర్ హైదరాబాద్...
9110784502

# రాముని మొక్కాలి..బిజెపిని తొక్కాలి

- కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే ఐదు గ్యారెంటీలు అమలు చేస్తాం చేస్తాం
- చదువుకున్న విద్యార్థికి లక్ష రూపాయలు బ్యాంకులో వేస్తాం
- ఉపాధి హామీ కూలీలకు రోజుకు 400 రూపాయలు ఇస్తాం
- ప్రతి మహిళ అకౌంట్ కు లక్ష రూపాయల డిపాజిట్ చేస్తాం
- రైతులకు రుణమాఫీ చేస్తాం పంటకు గిట్టుబాటు ధర చట్టబద్ధ చేస్తాం
- నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి



**సిరికొండ,స్నేహిత ఎక్స్ ప్రెస్:** రాముని మొక్కాలి బిజెపిని తొక్కాలి..అని నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి ఎంపీ ఎన్నికల్లో భాగంగా జీవన్ రెడ్డిని గెలిపించాలని ప్రచారం నిర్వహించారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే ఐదు గ్యారెంటీలను అమలు చేస్తామని రాహుల్ గాంధీ చెప్పారని ఎమ్మెల్యే భూపతి రెడ్డి అన్నారు. చదువుకున్న విద్యార్థికి లక్ష రూపాయలు బ్యాంకులో వేస్తాం ఉద్యోగం ఇచ్చి 9 నెలలు ఆ ఫ్రెండ్షిప్ కింద క్రెడింగ్ ఇస్తాం.ప్రతి మహిళకు అకౌంట్లో లక్ష రూపాయలు డిపాజిట్ చేస్తాం.. రైతులకు రుణమాఫీ చేస్తాం.. పంటకు గిట్టుబాటు ధర చట్టబద్ధత చేస్తాం..ఉపాధి హామీ కూలీలకు రోజుకు 400 రూపాయలు ఇస్తాం.. వ్యవసాయానికి అనుసంధానం చేస్తాం అని అన్నారు.నిజామాబాద్ జిల్లా సిరికొండ మండలంలోని వివిధ గ్రామాలలో నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి ఎంపీ ఎలక్షన్ ప్రచారంలో భాగంగా చీమన్ పల్లి,పంది మడుగు,పాకాల, కొత్త తిరుపతి,తూంపల్లి,కొండాపూర్, ముషీర్ నగర్,తదితర గ్రామాలు తండాలలో ఎంపీ ఎలక్షన్ ప్రచారం చేస్తూ చేతి గుర్తుకు ఓటు వేసి జీవన్ రెడ్డిని గెలిపించాలని ప్రచారం నిర్వహించారు.అనంతరం కొత్త తిరుపతి దేవస్థానాన్ని సందర్శించి కొబ్బరికాయ కొట్టి మొకు తీర్చుకున్నారు.అనంతరం తుంపల్లి కొండాపూర్ ముసిర్ నగర్ తదితర గ్రామాలలో కాంగ్రెస్ అభ్యర్థి జీవన్ రెడ్డిని ఎంపిక గెలిపించి పార్లమెంటుకు పంపాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు.కాంగ్రెస్ చేస్తున్న అభివృద్ధి పనులను ప్రజలలో వివరించారు.ఈ కార్యక్రమంలో సిరికొండ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షు డు బాకారం రవి,ముప్పగంగారెడ్డి, డిసిసి ప్రధాన కార్యదర్శి వెల్మ భాస్కర్ రెడ్డి,గొల్ల ఎర్రన్న,సొసైటీ చైర్మన్ చెల్లెమ్మ గంగాధర్,జడ్పిటిసి మాన్సింగ్ నాయక్,ఎస్సీ సెల్ అధ్యక్షుడు సామెల్,రూరల్ యూత్ అధ్యక్షుడు ఉమ్మాజీ నరేష్, కిషన్ కేత్ అధ్యక్షుడు గదరి నర్సారెడ్డి, జీళ్ళ మల్లేష్,జాఫర్,బీసీ సెల్ అధ్యక్షుడు నర్సింగ్ రావు,మైలారం విద్యాసాగర్ రెడ్డి,సీనియర్ నాయకుడు బాల రాజ్,చందర్, ముత్తన్న,దేగం సాయన్న,సిరికొండ రమేష్,బాకారం సంతోష్, రాజేశ్వర్ గౌడ్,రామ్ రెడ్డి,బంగ్లా నర్సయ్య, రిగ్గల నర్సయ్య,ముషీర్,తూంపల్లి విడిసి చైర్మన్ లక్ష్మణ్,మహేందర్, పాకాల వీడిసి కమిటీ,వివిధ గ్రామాల గ్రామ శాఖ అధ్యక్షులు కాంగ్రెస్ కార్యకర్తలు కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమ రథసారథి జగనన్నను మళ్ళీ గెలిపించుకుందాం



- ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి అరకు వైసిపి అభ్యర్థులను గెలిపించాలి
- వైఎస్సార్సిపి మండల అధ్యక్షుడు పాంగి పద్మారావు
- జర్జుల,కించాయిపుట్టు పంచాయతీ గ్రామాల్లో జోరుగా ఎన్నికల ప్రచారం

**ముంచింగిపుట్టు,స్నేహిత ఎక్స్ ప్రెస్:** ముఖ్యమంత్రిగా జగనన్నను మళ్లీ గెలిపించుకుని సంక్షేమాభివృద్ధిని సాధించుకుందామని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పాంగి పద్మారావు అన్నారు. మండలంలో గల జర్జుల పంచాయతీ పరిధిలోని సిందిపుట్టు,శిరగంపుట్టు, కడింబీరు,కించాయిపుట్టు పంచాయతీ పరిధిలోని మర్రిపుట్టు, అడల్ పుట్టు,కుమ్మిడిపుట్టు గ్రామాల్లో మండల అధ్యక్షుడు పద్మారావు ఆధ్వర్యంలో వైసిపి శ్రేణులు జగనన్న కోసం మేమంతా సిద్ధం అంటూ శనివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గ్రామాల్లో గడపగడపకు వెళ్లి సీఎం జగన్ అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమంపై ప్రజలకు వివరించారు.ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు పాంగి పద్మారావు మాట్లాడుతూ..గత ప్రభుత్వం అనేక హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేశారని,మళ్లీ కుట్రపూరిత రాజకీయలతో అబద్ధపు హామీలతో మోసం చేసేందుకు కూటమిగా ఏర్పడి రాబోతున్నారన్నారు.జగనన్న పాలనలో రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలకు మేలు జరిగిందని అనేక సంక్షేమ పథకాలు అమలు చేసి పేద ప్రజలకు జగన్ ఆదుకున్నారని అన్నారు. అందుకు మే 13న జరిగే సార్వత్రిక ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి జగనన్నను మళ్ళీ సీఎంగా గెలిపించుకుందామన్నారు. సంక్షేమ పథకాలు తిరిగి కొనసాగాలంటే జగన్మోహన్ రెడ్డి బలపరిచిన అరకు పార్లమెంటు అభ్యర్థి గుమ్మా తనూజరాణి,అరకు అసెంబ్లీ అభ్యర్థి రేగం మత్స్యలింగం ను తమ అమూల్యమైన ఓటును రెండు ఫ్యాన్ గుర్తుపై వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించి జగనన్నకు కానుకగా ఇవ్వాలని ఓటర్లకు ఆయన అభ్యర్థించారు. తొలుత గ్రామాల్లో పర్యటించిన వైసీపీ శ్రేణులకు ఆయా గ్రామాల మహిళలు కుంకుమ తిలకం దిద్ది పూలమాలలతో ఘన స్వాగతం పలికారు.ఈ కార్యక్రమంలో జర్జుల సర్పంచ్ పోర్తిమ,ఉప సర్పంచ్ సాధురాం,వైసిపి శ్రేణులు మోనేశ్వరరావు, గాసి, డాలిమ్మ, జగన్నాథం పడాల్, జయరాం,తిలక్,మల్లేష్,కామేష్ లతో పాటు అధిక సంఖ్యలో కార్యకర్తలు,ప్రజలు పాల్గొన్నారు.



## వివిధ పార్టీలకు చెందిన కార్యకర్తలు కాంగ్రెస్ లోకి చేరికలు

**కూకట్ పల్లి,స్నేహిత ఎక్స్ ప్రెస్:** సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు చూసి పార్టీ పట్ల ఆకర్షితులై వివిధ పార్టీలకు చెందిన కార్యకర్తలు కాంగ్రెస్లో చేరుతున్నారని కూకట్పల్లి నియోజకవర్గ ఇన్చార్జ్ బండి రమేష్ అన్నారు.శనివారం బాలానగర్ పార్టీ కార్యాలయంలో కోఆర్డినేటర్ కోటంరెడ్డి వినయ్ రెడ్డి, సమక్షంలో పెద్ద ఎత్తున వివిధ పార్టీలకు చెందిన ఫతేనగర్ డివిజన్ కార్యకర్తలు చంద్ర శేఖర్,శైలు యాదవ్ శ్రీనివాస్,కుమార్ గౌడ్, సాయిరాం మరియు ముఖ్యమైన నాయకులు కాంగ్రెస్ పార్టీ పార్టీ తీర్థం పుచుకున్నారు.వీరిని బండి రమేష్, కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలకు అనుగుణంగా పనిచేయాలని పార్టీ విజయానికి కృషి చేయాలని రమేష్ వారికి సూచించారు.ఈ కార్యక్రమంలో టిపిసిసి కార్యదర్శి సత్యం శ్రీరంగం, ఏ బ్లాక్ అధ్యక్షుడు నాగిరెడ్డి,బ్లాక్ అధ్యక్షులు రమేష్,బాకీ,మాధురి రాము,దండు యాదగిరి,కూకట్ పల్లి మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ లక్ష్మణ్,ఇజాజ్,హమీద్ తదితరులు పాల్గొన్నారు.

## మోడీ చేసిన అభివృద్ధి గడప గడపకు తెలపాలి



- జిల్లా ప్రధాన కార్యదర్శి ధర్మారం వెంకన్న

**కురవి,స్నేహిత ఎక్స్ ప్రెస్:** మండల కేంద్రంలోని బిజెపి మండల అధ్యక్షులు శ్రీరామోజు నాగరాజు అధ్యక్షతన శక్తి కేంద్ర కోఆర్డినేటర్స్ తో శనివారం ఎంపీడీవో కార్యాలయం ఆవరణలో సమావేశం నిర్వహించారు.ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా జిల్లా ప్రధాన కార్యదర్శి ధర్మారం వెంకన్న మాట్లాడుతూ..బూతు అధ్యక్షులతో ఆదివారం నుండి 28 29 30 తేదీలలో ఇంటింటికి ప్రచారం చేయాలని మోడీ చేసిన అభివృద్ధి ప్రతి ఒక్కరికి తెలియ చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో స్టేట్ కౌన్సిల్ నెంబర్ కొణతం పెంటయ్య శక్తి కేంద్ర కో ఆర్డినేటర్స్ బుక్క శంకర్రావు,కోడి రామకృష్ణ, కొణతం వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## స్ట్రాంగ్ రూములను కౌంటింగ్ కేంద్రాలను పరిశీలన





- స్ట్రాంగ్ రూమ్ లు, ఓట్ల లెక్కింపు కేంద్రాల్లో జాగ్రత్త చర్యలు చేపట్టండి
- జిల్లా కలెక్టర్,జిల్లా ఎస్పీ, జాయింట్ కలెక్టర్

**నంద్యాల,స్నేహిత ఎక్స్ ప్రెస్:** సార్వత్రిక ఎన్నికలు - 2024 కోసం ఏర్పాటు చేసుకున్న స్ట్రాంగ్ రూమ్ లు, ఓట్ల లెక్కింపు, రిసెప్షన్ కేంద్రాల్లో జాగ్రత్తగా,పటిష్టంగా ఏర్పాట్లు చేపట్టాలని నంద్యాల పార్లమెంట్ నియోజకవర్గం,శ్రీశైలం, నందికొట్కూరు,పాణ్యం,డోన్ అసెంబ్లీ నియోజకవర్గాల సాధారణ పరిశీలకులు పంకజ్ కుమార్, ఆళ్లగడ్డ,నంద్యాల, బనగానపల్లి అసెంబ్లీ నియోజకవర్గాల సాధారణ పరిశీలకులు అన్నవి దినేష్ కుమార్, పోలీస్ అబ్జర్వర్ హిమాన్సు శంకర్ త్రివేదిలు కలెక్టర్, ఎస్పీలను సూచించారు.శనివారం ఆర్ జిఎం కాలేజీ,శాంతిరాం ఇంజనీరింగ్ కాలేజీ,శాంతిరాం ఫార్మసీ కాలేజీలలో నిర్వహించనున్న ఓట్ల లెక్కింపు కేంద్రాలను జిల్లా కలెక్టర్ డా.కె.శ్రీనివాసులు, జిల్లా ఎస్పీ కె.రఘువీర్ రెడ్డి,జాయింట్ కలెక్టర్ టి. రాహుల్ కుమార్ రెడ్డిలతో కలిసి పరిశీలించారు. ఈ సం దర్భంగా సాధారణ, పోలీస్ పరిశీలకులు మాట్లాడుతూ స్ట్రాంగ్ రూమ్ లు, ఓట్ల లెక్కింపు, రిసెప్షన్ కేంద్రాల్లో పటిష్ట భద్రతలు తీసుకోవడంతో పాటు అన్ని రకాల జాగ్రత్త చర్యలు తీసుకోవాలని సూచించారు.ఆర్ జి ఎం కాలేజీలో నందికొట్కూరు, శ్రీశైలం పార్లమెంటు అసెంబ్లీ స్థానాలు, శాంతిరాం ఇంజనీరింగ్ కాలేజీలో ఆళ్లగడ్డ,బనగానపల్లె, నంద్యాల పార్లమెంటు,అసెంబ్లీ స్థానాలు,శాంతిరాం ఫార్మసీ కాలేజీలో డోన్ పార్లమెంటు, అసెంబ్లీ స్థానాల స్ట్రాంగ్ రూములను పరిశీలిస్తూ పలు ఆదేశాలు జారీ చేశారు. ఏర్పాట్లలో ఎలాంటి లోటుపాట్లు లేకుండా సకాలంలో పూర్తి చేసుకోలన్నారు.రిటర్నింగ్ అధికారులు స్థానిక తహసీల్దారుల సహకారం తీసుకొని ఏర్పాట్లలో నిమగ్నం కావాలని సూచించారు. నంద్యాల,డోన్, ఆత్మకూర్ ఆర్డీవోలు మల్లికార్జున్ రెడ్డి, మహేశ్వర్ రెడ్డి, మిర్యాల దాసు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## మాజీ సీఎం కేసీఆర్ పర్యటనను విజయవంతం చేయండి

- మైనారిటీ నాయకుడు ఎస్కే గౌసుద్దీన్

**కారేపల్లి,స్నేహిత ఎక్స్ ప్రెస్:** పార్లమెంట్ ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీ ఖమ్మం నియోజకవర్గం అభ్యర్థిగా పోటీ చేస్తున్న నామా నాగేశ్వరరావు గెలుపును కాంక్షిస్తూ ఈ నెల 29న ఖమ్మం జిల్లాలో మాజీ సీఎం కేసీఆర్ చేయనున్న బస్సు యాత్ర పర్యటనను విజయవంతం చేయాలని జిల్లా మైనారిటీ నాయకులు ఎస్కే గౌసుద్దీన్ బిఆర్ ఎస్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు.కారేపల్లి మండల కేంద్రంలో శనివారం ఆయన మాట్లాడుతూ..నామా గెలుపు కోసం ప్రతి ఒక్క కార్యకర్త సైనికుడిలా పనిచేయాలని కోరారు.బిఆర్ఎస్ అభ్యర్థిని గెలిపిస్తే లోక్ సభలో ఖమ్మం జిల్లా సమస్యలను వినిపించి,ఆ సమస్యల పరిష్కారానికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తారని,అందుకే బిఆర్ఎస్ అభ్యర్థిని గెలిపించాలని కోరారు.






## సాఫ్ట్ బాల్ జాతీయ ఛాంపియన్ షిప్ పోటీలకు సత్యశోధక్ పాఠశాల విద్యార్థి ఎంపిక

**సిరికొండ,స్నేహిత ఎక్స్ ప్రెస్:** ఈ నెల 28 నుండి 30 వరకు కర్ణాటక రాష్ట్రం తుంకూర్ లో జాతీయ సాఫ్ట్ బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరగనున్న 3వ జూనియర్ సౌత్ జోన్ సాఫ్ట్ బాల్ జాతీయ ఛాంపియన్ షిప్ పోటీలకు నిజామాబాద్ జిల్లా సిరికొండ మండలంలోని సత్యశోధక్ పాఠశాలకు చెందిన విద్యార్థి ఎంపికైనాడని తెలుపుటకు సంతోషిస్తున్నాము. పాఠశాలకు చెందిన ఎస్.సిద్ధార్థ ఈనెల 18న మెదక్ జిల్లా మనోహరాబాద్ క్రీడా ప్రాంగణంలో జరిగిన రాష్ట్ర స్థాయి జూనియర్ సాఫ్ట్ బాల్ ఎంపిక పోటీలో ఉత్తమ ప్రతిభ కనబరచి జాతీయ స్థాయికి ఎంపిక కావడం జరిగింది.జాతీయ స్థాయికి ఎంపికైన ఎస్. సిద్ధార్థకు జిల్లా సాఫ్ట్ బాల్ అసోసియేషన్ అధ్యక్షుడు వి ప్రభాకర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి మార్కంటి గంగా మోహన్ లు అభినందించడం జరిగింది.పాఠశాల నుండి ఎంపికైన ఎస్.సిద్ధార్థకు కరస్పాండెంట్ ఆర్.నర్సయ్య,ప్రత్యేక జ్ఞాపికను అందించి అభినందించడం జరిగింది.జాతీయ స్థాయి పోటీలలో క్రీడా నైపుణ్యం,స్ఫూర్తితో రాష్ట్ర జట్టును ప్రథమ స్థానంలో నిలవడానికి కృషిచేయాలి అన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్.నర్సయ్య,గంగారెడ్డి మరియు వ్యాయమ ఉపాధ్యాయులు అనిల్,సంతోష్,శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## భారత రాష్ట్ర సమితి ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జెండా ఆవిష్కరణ

■ పార్లమెంట్ సభ్యురాలు మాలోత్ కవిత



**మహబూబాబాద్,స్నేహిత ఎక్స్ ప్రెస్:** భారత రాష్ట్ర సమితి పార్టీ జిల్లా కార్యాలయంలో తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాల వేసి జెండాను ఆవిష్కరించిన భారాస జిల్లా అధ్యక్షులుపార్లమెంట్ అబ్యర్థిమాలోత్ కవిత..ఎమ్మెల్సీ తక్కళ్లపల్లి రవీందర్ రావు,ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు తెల్ల శ్రీనివాస్,మున్సిపల్ చైర్మన్ రామ్మోహన్ రెడ్డి,వైస్ చైర్మన్ మర్నేని వెంకన్న,బీరవెల్లి భరత్,కుమార్ రెడ్డి,గద్దె రవి,గోగుల రాజు,ముత్యం వెంకన్న గౌడ్,జడ్పీ కో ఆప్షన్ మహబూబ్ పాషా,బాణోత్ రవి కుమార్,ఎడ్ల వేణు మాధవ్,జెర్రిపోతుల వెంకన్న, ఎండి.ఫారీద్,పొన్నాల యుగేందర్,బాణోత్ రాము, రవిష్,బూర్ల ప్రభాకర్,మర్నేని కిరణ్,అసిఫ్ అలీ,కర్పూరపు గోపి, డౌలగర్ శంకర్,తప్పెట్ల వెంకన్న,నీలేష్ రాయ్,మందులరఘు, పుచ్చకాయల రామకృష్ణ, మడత వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీ అభ్యర్థి బైరెడ్డి శబరి సమక్షంలో టీడీపీలో చేరిక



■ నంద్యాల పట్టణంలోని నూనెపల్లె వాసులు

**నంద్యాల,స్నేహిత ఎక్స్ ప్రెస్:** నంద్యాల పట్టణంలోని,నూనెపల్లి కు చెందిన పెరుమళ్ళ శ్రీనివాసులు, ప్రతాప్, బొల్లిపల్లి వెంకట రమణ, నరసింహ,రేణు కుమార్,కందుల కుమార్,అంకయ్య,రఫీలు శనివారం నంద్యాల టీడీపీ ఎంపీ అభ్యర్థి డాక్టర్- బైరెడ్డి,శబరి ఎన్నికల కార్యాలయంలో బైరెడ్డి శబరి సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు.ఈ సందర్భంగా బైరెడ్డి, శబరి మాట్లాడుతూ..ఈ ఎన్నికల్లో టీడీపీ విజయం సాధిస్తుందని, జగన్ పాలనకు విముక్తి పలికే రోజులు కేవలం రెండు వారాలేనన్నారు.చంద్రబాబు నాయుడు నాయకత్వంలో మంచి పాలన ప్రజలకు అందుతుందన్న ధీమా ఆమె వ్యక్తం చేశారు.టీడీపీ కండువాలు మెడలో వేసి,బైరెడ్డి శబరి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారికీ సముచిత స్థానం కల్పిస్తామన్నారు.టీడీపీ నాయకులు,కార్యకర్తలు ఇంటింటికి వెళ్లి ప్రచారం చేసి పార్టీ అభ్యర్థుల టిడిపి గెలుపుకు పాటుపడాలని కోరారు.

## ఎన్నికల అధికారిని కలిసిన జిల్లా ఎస్పీ



నంద్యాల,స్నేహిత ఎక్స్ ప్రెస్: నంద్యాల జిల్లాకు విచ్చేసిన ఆళ్లగడ్డ ,నంద్యాల,బనగానపల్లి నియోజకవర్గాలకు సంబంధించిన ఎన్నికల ప్రత్యేక పరిశీలకులు ఎ.దినేష్ కుమార్ ఐఏఎస్ ని ఆర్.అండ్.బి అతిథి గృహం నందు జిల్లా ఎస్పీ కె .రఘువీర్ రెడ్డి ఐపీఎ స్ పుష్పగుచ్ఛంతో మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు.అనంతరం రాబోవు సార్వత్రిక ఎన్నికల దృష్ట్యా జిల్లాలో తీసుకుంటున్న భద్రతాపరమైన ముందస్తు చర్యలు గురించి,ఆయా నియోజకవర్గాల భౌగోళిక పరిస్థితుల గురించి నంద్యాల జిల్లా ఎస్పీ కె.రఘువీర్ రెడ్డి క్లుప్తంగా వివరించారు.

## కంగ్టిలో కుస్తీల పోటీలు పురుషుడితో తలపడిన యువతి



**కంగ్టి,స్నేహిత ఎక్స్ ప్రెస్:** సంగారెడ్డి జిల్లాలోని కంగ్టి మండల కేంద్రంలోని శ్రీ సిద్ధేశ్వర జాతరలో భాగంగా శనివారం కుస్తీల పోటీలు నిర్వహించడం జరుగింది.స్థానిక ఆలయ కమిటీ అధ్వర్యంలో నిర్వహించిన ఈ కుస్తీల పోటీలో కర్ణాటక,మహారాష్ట్ర,తెలంగాణ నుంచి మల్ల యోధులు పాల్గొన్నారు. ఇందులో పురుషుడితో మహిళలు కుస్తీలో తలపడ్డారు దీంతో కుస్తీ పోటీ రసవత్తరంగా కొనసాగింది.ఈ పోటీలో పురుషుడిని ఓడించి యువతి గెలుపొందింది.దీంతో ఆలయ కమిటీ గొలుపొందిన యువతిని అభినందించి బహుమతులు అందజేశారు.ఈ కుస్తీ పోటీలకు వివిధ గ్రామాల నుంచి ప్రజలు యువకులు భారీసంఖ్యలో పాల్గొన్నారు.

# సంక్షేమం వైపు జగనన్న చూపు

- ప్రజల వైపు బిఎస్ఆర్ చూపు
- వైసిపి గెలుపుతో మరో 20 ఏళ్లు అభివృద్ధి ముందుకు
- వైయస్సార్ సున్నా వడ్డీ క్రింద రూ.3 లక్షల రుణమాఫీ
- బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి వెంట మేమున్నాం
- పట్టణ వైసీపీ శ్రేణులు ఫ్యాన్ గుర్తు గెలిపించేందుకు జోరుగా ప్రచారం







**నందికొట్కూర్,స్నేహిత ఎక్స్ ప్రెస్:** వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రతి ఆలోచన ప్రజలకు సంక్షేమలవైపే చూపు షాప్ చైర్మన్ బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి నమ్మిన కార్యకర్త మరియు ప్రజల వైపే చూపు అని నందికొట్కూరు పట్టణ ముఖ్య వైసీపీ నాయకులు ప్రధాన నమ్మకం విశ్వాసంతో షాప్ చైర్మన్ బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి వెంట ఉండి మే 13న జరగనున్న ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తు అభ్యర్థి దారా సుదీర్, గెలుపు కోసం విస్తృత ప్రచారం చేపట్టడం జరిగింది.ఇందులో భాగంగా శనివారం నందికొట్కూర్ పట్టణంలోని 20, 28వ వార్డు రాజా వీధి,రామాలయం వీధిలో నందికొట్కూరు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్.దార సుధీర్ కు మద్దతుగా గడప గడపకు వెళ్ళి ఎన్నికల ప్రచారం నిర్వహించిన శాప్ చైర్మన్ బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి వైసీపీ ప్రభుత్వం చేసిన సంక్షేమాభివృద్ధి ని ప్రజలకు వివరించారు. పేద ప్రజలకు మేలు జరగాలంటే మళ్ళీ జగనన్నే సీయం కావాలని అన్నారు.ఫ్యాన్ గుర్తుపై మీ అమూల్యమైన ఓటు వేసి జగనన్నను గెలిపించాలని కోరారు.ఈ సందర్భంగా షాప్ చైర్మన్ బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి మాట్లాడుతూ..ప్రజల నాయకుడు వైఎస్ రాజశేఖర్ రెడ్డి,తనయుడు వైయస్ జగన్మోహన్ రెడ్డి,ఎన్నికల మేనిఫెస్టోలో డాక్రా మహిళల కోసం వైఎస్సార్ సున్న వడ్డీ కింద మూడు లక్షల వరకు రుణా మాఫీ,అమ్మ ఓడి కిందా 15 వేల నుంచి 17 వేల వరకు అందించేందుకు హామీ ఇవ్వడం జరిగిందన్నారు.రానున్న ఎన్నికల్లో వైసీపీ గెలుపు ఖాయం రాష్ట్ర 20 ఏళ్ల అభివృద్ధి ముందుకు వెళ్లడం ఖాయమని అన్నారు. అనంతరం పట్టణ వైసీపీ నాయకులు మాట్లాడుతూ..షాప్ చైర్మన్ బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి వేసే ప్రతి అడుగులో వెన్నంటి ఉండి నందికొట్కూరు నియోజకవర్గం వైసీపీ అభ్యర్థి గెలుపు కోసం 24/7 కృషి చేసి పట్టణ ప్రజల కోసం పాటుపడతామన్నారు.కాబట్టి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని వార్డు ప్రజలను కోరారు.ఈ మున్సిపల్ చైర్మన్ దాసి సుధాకర్ రెడ్డి,పట్టణ అధ్యక్షులు మన్సూర్,ఉపాధ్యక్షులు చింతా విజ్జి,జిల్లా ఎక్జిక్యూటివ్ మెంబర్ ఉస్మాన్ బేగ్,రాష్ట్ర ఉర్దూ అకాడమీ డైరెక్టర్ సుకుర్ మియ్య, కౌన్సిలర్ షేక్ అబ్దుల్ హమీద్, జె.రాధిక,తాహీర్ అహ్మద్,మాజీ కో ఆప్షన్ సభ్యులు జబ్బార్,రిటైర్డ్ మండల విద్యాశాఖ అధికారి రంగారెడ్డి,నియోజకవర్గ ఎస్సీ సెల్ బొల్లెద్దుల రామక్రిష్ణ,కౌన్సిలర్ లు కాటెపోగు చిన్నరాజు,చాంద్ భాష, అబ్దుల్ రవూఫ్, చెరుకు సురేష్, అల్లురి క్రిష్ణ,రజిని కుమార్ రెడ్డి, మనపాడు అశోక్,వి.ఆర్ శ్రీను, బోయ శేఖర్,సన అబ్దుల్లా,దేశెట్టి శ్రీనివాసులు,షేక్ నాయబ్,శాలి ఫైల్వాన్,సప్లయర్ సత్యనారాయణ,రైతు సంఘం బాబు,గోవింద రెడ్డి,బి.అబ్దుల్లా, సెంట్రింగ్ వలి,కురువ శ్రీను,బొట్టు రవి,ఆశాం,బరగొడ్ల బాబు,ఉస్మాన్, జగన్ రఫీ,గపూర్,వెంకట స్వామి, బద్రి,అనీల్ సప్లయర్ అనీల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## హస్తం గుర్తుకు ఓటు వేసి కాంగ్రెస్ గెలిపించాలి





**పాణ్యం,స్నేహిత ఎక్స్ ప్రెస్:** ఉపాధి కూలీలకు 200 రోజులు పని దినాలు పెంచాలి.రోజుకు 600 రూపాయలుకూలి ఇవ్వాలని సిపిఎం పార్టీ అభ్యర్థి కామ్రేడ్ గౌస్ దేశాయ్ సుత్తి,కొడవలి,నక్షత్రం గుర్తుకు,ఎంపీగా కాంగ్రెస్ అభ్యర్థి లక్ష్మీ నరసింహ యాదవ్ హస్తం గుర్తుకు ఓట్లు వేసి,వేయించి గెలిపించాలని కోరుతూ,పాణ్యం మండలం తమ్మరాజు పల్లె గ్రామంలో ఉపాధి కూలీల సమావేశంలో సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు ఏ.రాజశేఖర్, వై.ఎల్లయ్య,సిపిఎం పార్టీ జిల్లా నాయకులు వై.వెంకటేశ్వర్లు,రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు వి. సుబ్బరాయుడు,లు మాట్లాడుతూ..ఒకవైపు జీవితా అవసరాల వస్తువుల ధరలు పెరిగిపోతున్న,ఉపాధి కూలీల రేట్లు పెరగడం లేదని ఎండా కాలంలో అదనపు కూలి ఇవ్వాలని,భూమి లేని వ్యవసాయ కూలీలకు ప్రభుత్వ భూములు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు.పేదలు ఉపాధి కూలీల సమస్యలు ఏ రోజు పట్టించుకోని వైఎస్ఆర్ సీపీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డిని,టిడిపి అభ్యర్థి గౌరుచరితను ఓడించాలని,నిరంతరం ప్రజా సమస్యలపై పోరాడుతున్న, సిపిఐ,కాంగ్రెస్ పార్టీలు బలపరుస్తున్న సిపిఎం పార్టీ అభ్యర్థి కామ్రేడ్ గౌస్ దేశాయ్ ని గెలిపించాలని,ఉపాధి కూలీలను నాయకులు కోరారు.అదేవిధంగా పాణ్యం మండల కేంద్రంలో ప్రజానాట్యమండలి బృందం వారు ఎస్సార్ బీసీ కాలనీ కొనిదేడు ప్రచారం నిర్వహించారు.ఈ ప్రచార కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా నాయకులు ఏ.సురేష్ ,ఓ.ప్రసాద్, మధు,వెంకటరమణ, సుబ్బరాయుడు,రాజ బాబు, సుధాకర్,ప్రజానాట్య మండలి జిల్లా కార్యదర్శి నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

## గెలుపే లక్ష్యంగా మండ్రా గిత్త ఎన్నికల ప్రచారం





■ బిఆర్ఆర్ నగర్(15 వార్డులో) పట్టణ టిడిపి శ్రేణులతో విస్తృత ప్రచారం

**నందికొట్కూర్,స్నేహిత ఎక్స్ ప్రెస్:** నందికొట్కూరు నియోజకవర్గంలో టిడిపి గెలుపే లక్ష్యంగా టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి గిత్త జయసూర్య నందికొట్కూర్ పట్టణం 15వ వార్డులో బాబు సూపర్ 6 ఎన్నికల శంఖారావం కార్యక్రమంలో భాగంగా శనివారం 15వ వార్డులో ఇంచార్జ్ గోవర్ధనగిరి ఆధ్వర్యంలో టిడిపి మేనిఫెస్టోను నంద్యాల పార్లమెంట్ టిడిపి ఇంచార్జ్ మాండ్ర శివానందరెడ్డి మరియు టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి గిత్త జయసూర్య,పార్టీ పరిశీలకులు శ్రీకాంత్ రెడ్డిలు చంద్రబాబు నాయుడు ప్రకటించిన బాబు సూపర్ 6 పథకాలను వివరించి,మే 13న జరగబోయే సార్వత్రిక ఎన్నికల్లో మీ అమూల్యమైన ఓటు గిత్త జయసూర్య కు మీ అమూల్యమైన ఓటు వేసి అఖండ మెజార్టీతో గెలిపించాలని వార్డు ప్రజలనుకోరారు.ఈ కార్యక్రమంలో నాయకులు మాండ్ర సురేంద్రనాథ్ రెడ్డి,కన్వీనర్ భాస్కర్ రెడ్డి, ముర్తుజావాలి,షకీల్ అహమ్మద్, జాకీర్ హుస్సేన్, జమీల్,చాంద్ బాషా,శ్రీకాంత్ గౌడ్,ఎల్లయ్య ఆచారి, సత్తార్, వహీద్,వడ్డే శ్రీను, వేణుగోపాల్,నిమ్మకాయల రాజు, కృష్ణారెడ్డి,రాజు,కుమార్,సురేష్, రవి, కళాకార్,నిమ్మకాయల మోహన్,పల్లె విజ్జి,అయ్యన్న,శేఖర్, మీనాక్షిదేవి తదితరులు పాల్గొన్నారు.

# వైసిపి జెండా ఎగరవేస్తాం





■ గ్రామాల అభివృద్ధి వైసిపితోనే సాధ్యం

■ ఎమ్మెల్యే అభ్యర్థి,మండల వైసీపీ నాయకులు

**నందికొట్కూర్,స్నేహిత ఎక్స్ ప్రెస్:** మే 13న జరగనున్న ఎన్నికల్లో వైసీపీ గెలుపు కోసం నందికొట్కూరు మండల పరిధిలోని దామగంట్ల గ్రామంలో నందికొట్కూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ దారసుధీర్ శనివారం గడపగడపకు తిరిగుతూ రానున్నా ఎన్నికలలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఫ్యాన్ గుర్తుకు ఓటువేయాలని ఓటర్లను అభ్యర్థించారు.ఈ కార్యక్రమంలో వైసిపి సీనియర్ నాయకులు కేశవరెడ్డి ,ఎంపిపి మురళీకృష్ణ రెడ్డి,ఎన్ వెంకట్‌రెడ్డి,బైరెడ్డి శ్రీనివాసరెడ్డి,ఉప సర్పంచ్ ఏసురత్నం,తిరుపాలు,జావిద్ మియ్య,సుదాకర్,ఏసన్న,బోయ శ్రీను,ఖాదర్ భాష,మన్సూర్, కలీల్,సూరి,వెంకటశివుడు,చాంద్ భాష,సలాంమియ్య,విద్యార్థి విభాగం జిల్లా వైస్సార్సీపీ అధ్యక్షులు సురేష్ యాదవ్,మండల కన్వీనర్ రవికుమార్,జేసీఎ స్ మండలకన్వీనర్ ఓంకార్‌రెడ్డి, జేసీఎ స్ తాలుకా కన్వీనర్ అశోక్ రెడ ,సింగిల్విండో చైర్మన్ మహేశ్వరరెడ్డి,ఎంపిటిసిలు సురేష్,సురేష్ యాదవ్, నాగేశ్వరరావు, కట్టారవి,శేఖర్ రెడ్డి,బ్రహ్మంరెడ్డి,శేషన్న,అయ్యన్న, వైసిపి నాయకులు పాల్గొన్నారు.



## 138వ మేడే రోజున వాడవాడలా ఎర్రజెండాలు ఎగరవేయాలి

■ నల్లు సుధాకర్ రెడ్డి సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు

**కురవి,స్నేహిత ఎక్స్ ప్రెస్:** శ్రామిక కార్మిక వర్గాలు సంఘటితంగా కార్మికుల హక్కుల దినోత్సవం మేడే రోజున వాడ వాడలా ఎర్రజెండాలు ఎగురవేసి శ్రమజీవులు ఐక్యతను చాటాలని సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు నల్లు సుధాకర్ రెడ్డి పిలుపునిచ్చారు. శనివారం కురవి మండల కేంద్రం పార్టీ కార్యాలయంలో మేడే గోడ పత్రికలను ఆవిష్కరించిన సందర్భంగా నల్లు సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ..స్వాతంత్ర భారతంలో కార్మిక వర్గాలు సుదీర్ఘ కాలంగా పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను సమూలంగా రద్దుచేసి నాలుగు లేబర్ కోడులను తీసుకువచ్చిన సందర్భంలో సిపిఐ ఏఐటియూసిలు మేడే సందర్భంగా వాడవాడలా ఎర్రజెండాలను ఎగరేసి శ్రమజీవుల ఐక్యతను చాటుతూ, బిజెపి ప్రభుత్వానికి రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పి శ్రామిక కార్మిక వర్గాల అనుకూలమైన ఇండియా కూటమిని అభ్యర్థులను గెలిపించాలని కోరడం జరిగింది.ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి కరణం రాజన్న నాయకులు మారగాని బాలకృష్ణ, బుర్ర సమ్మయ్య,తురక రమేష్, పోలేపాక వెంకన్న,బొల్లం ఉప్పలయ్య, కలగూర నాగరాజు, రవి,అప్పల వెంకన్న,నర్సింగ్గం గురవయ్య తదితరులు పాల్గొన్నారు.

## హస్తం గుర్తుకు ఓటెయ్యండి అభివృద్ధి చేసి చూపిస్తా

■ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి తోగూరు ఆర్థర్



**నందికొట్కూర్,స్నేహిత ఎక్స్ ప్రెస్:** ప్రాంతీయ పార్టీలకు స్వస్తి పలికి జాతీయ పార్టీ అయినా కాంగ్రెస్ పార్టీకి ఓటు వేస్తే రాష్ట్రం ప్రత్యేక హెూదాతో పాటు నందికొట్కూరు నియోజకవర్గంలో కులమతా లకతీతంగా అభివృద్ధి చేసి చూపిస్తానని నందికొట్కూరు కాంగ్రెస్ అభ్యర్థి తోగురు ఆర్థర్ ఎన్నికల ప్రచారంలో అన్నారు. శనివారం నందికొట్కూరు మున్సిపాలిటీ పరిధిలో 3వ వార్డ్ మరియు 24వ వార్డ్ నందు కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి తోగురు ఆర్థర్ ప్రతి ఇంటి వద్దకు వెళ్లి వార్డు ప్రజలందరూ హస్తం గుర్తు మీద ఓటు వేసి నన్ను మరియు నంద్యాల పార్లమెంటు అభ్యర్థిగా నరసింహ యాదవ్ ను గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ ఉండవల్లి ధర్మారెడ్డి,షరీఫ్, ఇండియా కూటమి నాయకులు కమ్యూనిస్టు సోదరులు నాగేశ్వరరావు ,పకీర్ సాబ్,మజీద్ మియా, జయమని,కాంగ్రెస్ పార్టీ నాయకులు మహబూబ్ బాషా, జూపాడు బంగ్లా షాజహాన్, తమ్మడపల్లె ఫ్రాన్సిస్, ఈనాయతుల్లా,సీతారాముడు, బూసి గౌడ్,చిట్టి రెడ్డి ఏసేపు భాస్కర్ సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.



# గుంటూరు ఎంపిగా అత్యధికులు నామినేషన్

■ శ్రీకాకుళంలో అత్యల్పంగా నామినేషన్లు

**అమరావతి,స్నేహిత ఎక్స్ ప్రెస్:** సార్వత్రిక ఎన్నికల్లో శుక్రవారం పూర్తి కావాల్సిన నామినేషన్ల పరిశీలన ప్రక్రియ తీవ్ర ఆలస్యమైంది. పెద్ద సంఖ్యలో దాఖలు కావటంతో వాటిని స్క్రూటిని చేసేందుకు రిటర్నింగ్ అధికారులు రెండ్రోజుల సమయం తీసుకున్నారు. 25 పార్లమెంట్ నియోజకవర్గాలకు మొత్తం 686 నామినేషన్లు దాఖలైనట్టు రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి కార్యాలయం ప్రకటించింది. ఇందులో 503 నామినేషన్లకు రిటర్నింగ్ అధికారులు ఆమోదం తెలిపారు. మొత్తం 183 నామినేషన్లను వివిధ కారణాలతో తిరస్కరించారు. అత్యధికంగా గుంటూరు పార్లమెంట్ నియోజకవర్గానికి 47, శ్రీకాకుళం పార్లమెంట్ స్థానానికి అత్యల్పంగా 16 దాఖలయ్యాయి. 175 అసెంబ్లీ నియోజకవర్గాలకు గాను మొత్తం 3,644 నామినేషన్లు దాఖలయ్యాయి. వీటిలో 2,705 నామినేషన్లను రిటర్నింగ్ అధికారులు పరిశీలన అనంతరం ఆమోదించారు. 939 నామినేషన్లు తిరస్కరించారు. అత్యధికంగా తిరుపతి అసెంబ్లీ నియోజకవర్గానికి 52 దాఖలైతే అత్యల్పంగా చోడవరం నియోజవర్గంలో 8 నామినేషన్లు దాఖలు అయ్యాయి. ఏప్రిల్ 29 వరకూ నామినేషన్ల ఉపసంహరణకు ఎన్నికల సంఘం గడువు విధించింది. ఉపసంహరణ అనంతరం తుది అభ్యర్థుల జాబితాను ప్రకటించనుంది.

# కెసిఆర్ కరెంట్ కోతలు ఉత్తిదే

■ ట్వీట్‌పై సిఎం రేవంత్ స్పందన

■ విచారణకు ఆదేశించడంతో బయటపడ్డ నిజాలు

■ ఎక్కడా కోతలు లేవని తేల్చిన విద్యుత్ అధికారులు

**హైదరాబాద్,స్నేహిత ఎక్స్ ప్రెస్:** కెసిఆర్ కరెంట్ కోతలపై చేసిన ట్వీట్ ఉత్తిదే అని తేలిపోయింది. కెటిఆర్ ట్వీట్‌పై స్పందించిన సిఎం రేవంత్ ఆదేశాలతో విద్యుత్ అధికారులు రికార్డులు తనిఖీలు చేశారు. మహబూబ్‌నగర్‌లో మాజీమంత్రి శ్రీనివాసరెడ్డి ఇంటివద్ద ఎలాంటి కట్స్ లేకుండా విద్యుత్ సరఫరా అయినట్లు రికార్డుల్లో తేలింది. తెలంగాణలో పవర్ కట్స్ అంటూ బీఆర్ఎస్ చీఫ్, మాజీ సీఎం కేసీఆర్ చేసిన ట్వీట్.రాజకీయదుమారం రేపింది. నిన్న మహబూబ్ నగర్ లోని మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ ఇంట్లో భోజనం చేస్తున్నప్పుడు రెండుసార్లు కరెంట్ పోయిందని ట్విట్టర్ లో కేసీఆర్ చెప్పారు. రోజుకు పదిసార్లు కరెంట్ పోతుందని తనతో ఎమ్మెల్యేలు చెప్పినట్లు చెప్పారు. రాష్ట్రంలో చాలా విచిత్రమైన ఘటనలు జరుగుతున్నాయని కేసీఆర్ అన్నారు. రాష్ట్రాన్ని పాలిస్తున్న కాంగ్రెస్ పార్టీ వైఫల్యానికి ఇంతకన్నా గొప్ప నిదర్శనం ఏముంటుందని ప్రశ్నించారు. రాష్ట్ర ప్రజలు, మేధావులు ఆలోచించాలని ట్వీట్ చేశారు కేసీఆర్.అయితే కేసీఆర్ ట్వీట్ పై స్పందించారు సీఎం రేవంత్ రెడ్డి. విచారణకు వెంటనే ఆదేశించారు. దీనిపై విచారణ చేపట్టిన మహబూబ్ నగర్ విద్యుత్ అధికారులు.. ఎలాంటి పవర్ కట్స్ లేవని తేల్చి చెప్పారు. శ్రీనివాస్ గౌడ్ నివాసముంటున్న ప్రాంతంలో చెక్ చేశామని.. విద్యుత్ సబ్ స్టేషన్లో కూడా రికార్డులను చెక్ చేశామన్నారు. ఎలాంటి పవర్ కట్స్ లేవని విద్యుత్ అధికారులు స్పష్టం చేశారు. లేనిపోని అబద్దాలతో కేసీఆర్ దుష్ప్రచారం చేస్తున్నారని సీఎం రేవంత్ మండిపడ్డారు. మొన్న సూర్యాపేటలో కరెంట్ పోయిందని అబద్ధం చెప్పారు. ఇవ్వాళ మహబూబ్‌నగర్‌లోనూ ఇప్పుడు అవే అబద్దాలు చెప్పారని ఫైరయ్యారు. కేసీఆర్‌కు మరీ ఇంత అధికార దాహం ఎందుకని ప్రశ్నించారు. ఓడిన తర్వాత కూడా ఆయనకు ఇంకా గర్వం తగ్గలేదన్నారు.

# మారిన ఇంటర్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షల తేదీలు

■ మే 24 నుండి జూన్3 వరకు పరీక్షల తేదీల మార్పు

**హైదరాబాద్,స్నేహిత ఎక్స్ ప్రెస్:** తెలంగాణ ఇంటర్ బోర్డు కీలక ప్రకటన చేసింది. ఇంటర్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షల తేదీల్లో మార్పులు చేసింది ఇంటర్ బోర్డు. ముందుగా మే 24 నుండి జూన్ 1 వరకు ఉన్న పరీక్షల తేదీలను.. మే 24 నుండి జూన్3 వరకు పరీక్షల తేదీలను మార్చింది బోర్డు. మే 27న నల్లగొండ?ఖమ్మం?వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నిక ఉన్న నేపథ్యంలో ఈ మార్పులు చేసినట్లుగా తెలుస్తుంది. ఫస్టియర్, సెకండియర్ పరీక్షలు ఒకే రోజున నిర్వహిస్తారు. ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు ఇంటర్ ఫస్ట్ ఈయర్ ఎగ్జామ్స్, మధ్యాహ్నం 2.30 నుండి సాయంత్రం 5.30 వరకు ఇంటర్ సెకండ్ ఈయర్ పరీక్షలు నిర్వహించనున్నట్లుగా ఇంటర్ బోర్డు తెలిపింది. సప్లిమెంటరీ పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులు ఏప్రిల్ 25 నుంచి మే 2 వరకు పరీక్ష ఫీజు చెల్లించాల్సి ఉంటుంది. కాగా ఇటీవలే ఇంటర్ ఫస్టియర్, సెకండియర్ పరీక్షల ఫలితాలు వెలువడ్డాయి. ఫస్టియర్ ఫలితాల్లో రంగారెడ్డి, మేడ్చల్ జిల్లాలో టాప్ లోనిలవగా..సెకండియర్ రిజల్ట్ లో ములుగు జిల్లా అత్యధిక ఉత్తీర్ణతతో ఫస్ట్ ప్లేసులో నిలిచింది. ఫస్ట్ ఇయర్‌లో 60.01 శాతం ,సెకండియర్ లో 64.19 శాతం ఉత్తీర్ణత సాధించారు.

# ఓట్ల కోసం దేవుళ్ల వెంటపడ్డ బిజెపి

■ బెజ్జూరు సన్నాహక సభలో సీతక్క విమర్శలు

**కొమురంభీం,స్నేహిత ఎక్స్ ప్రెస్:** బీజేపీ నేతలు ఓట్ల కోసం దేవుళ్లను రాజకీయ అంశాలుగా మార్చుకుంటున్నారని మంత్రి సీతక్క తీవ్రస్థాయిలో మండిపడ్డారు. ప్రజల్లో మతచిచ్చు ఏరపడం గొప్పకాదని అన్నారు. బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలపై సీతక్క తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. వివరించారు. జనం నుంచి డబ్బులు వసూల్ చేసి మరి అయోధ్యలో ఆలయం నిర్మించారని గుర్తుచేశారు. దేవుడి సెంటిమెంట్ వల్ల నాలుగు ఓట్లు పడతాయని చూస్తారని విరుచుకుపడ్డారు. బెజ్జూర్‌లో జరిగిన కాంగ్రెస్ సన్నాహక సమావేశంలో మంత్రి సీతక్క మాట్లాడారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌పై సీతక్క మండిపడ్డారు. ఎన్నికల సమయంలో కేసీఆర్ బయటకు వస్తాడని విమర్శించారు. మిగతా టైమ్‌లో బయటకు రాడని, ప్రజల సమస్యల గురించి పట్టించుకోడని మండిపడ్డారు. ఇప్పుడు కేసీఆర్ బయటకొచ్చి చెప్పే మాటలను ప్రజలు విశ్వసించడం లేదని విరుచుకుపడ్డారు. సీనియర్ నేత, మాజీ మంత్రి హరీశ్ రావుపై మంత్రి సీతక్క విమర్శలు గుప్పించారు. బీఆర్ఎస్ పార్టీలో హరీశ్ రావు మరో ఏక్‌నాథ్ షిండే అవుతారని సంచలన వ్యాఖ్యలు చేశారు.

# మాధవీలత స్ట్రాంగ్ విమెన్

■ రేణూదేశాయ్ కాంప్లిమెంట్

**స్నేహిత ఎక్స్ ప్రెస్:** హైదరాబాద్ పార్లమెంట్ బీజేపీ అభ్యర్థి మాధవీలత కొంపెల్ల స్ట్రాంగ్ వుమెన్ అని నటి, జనసేన అధినేత పవన్ కల్యాణ్ మాజీ భార్య రేణుదేశాయ్ తన ఇన్‌స్టాగ్రామ్‌లో పేర్కొంది. ఈ పోస్టు సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. మాధవీలత ఫొటోను షేర్ చేస్తూ చాలా రోజుల తర్వాత బలమైన మహిళలను చూశారని ఆమె కోట్‌చేశారు. ఈ పోస్టు పెట్టడానికి తాను ఎవరి దగ్గర ప్యాకేజీ తీసుకోలేదని కూడా పేర్కొన్నారు. 'నాకు అనిపించిన భావనను అందరికీ చెప్పాలని భావించాను' అని ఆమె పోస్టు పెట్టారు.

# గుక్కెడు నీరు కరువాయే..బ్రతుకు భారమాయె

■ గ్రావిట్ స్కీములు పైపులైన్ల ఫలితం శూన్యం

■ ఓట్ల కోసం నోట్లు చల్లుతారు గాని సమస్యలు పరిష్కరించారా

■ బోరు,చెలమల నీరు అడుగంటి పోతున్న పట్టించుకోని నాధుడే లేడు

■ జనజీవనంలో మేమున్నాం గుర్తించండి

■ రంగు మారిన నీళ్లు తాగి దీర్ఘకాలిక రోగాలు

■ కిలోమీటరు దూరం వెళ్లి పారే గెడ్డ నీరు తెచ్చుకోవాల్సిన దుస్థితి



**ముంచింగిపుట్టు,స్నేహిత ఎక్స్ ప్రెస్:** ప్రభుత్వాలు ప్రజాప్రతినిధులు మారిన గిరిజనులు అభివృద్ధికి నోచుకోక పట్టించుకోని నాధుడు లేక కొండలు ఎక్కి గుండ్రాల మీద నడుచుకుంటూ గుక్కెడు నీటి కోసం అరచేతుల ప్రాణం పెట్టుకుని ప్రాణాలను ప్రాణంగా పెట్టి వాగుల వెంట వెళ్లి తెచ్చుకోవడం జరుగుతున్న సంబంధిత అధికారుల దృష్టికి తీసుకు వెళ్లినప్పటికీ గిరిజన సమస్యలు పట్టించుకోడంలో మొద్దు నిద్ర పోతుంటే గుక్కెడు నీరు కరువాయే గిరిజనుల బ్రతుకు భారమాయెను అనే విధంగా తయారయింది.నిలువుటద్దం అల్లూరి సీతారామరాజు జిల్లా ముంచంగి పుట్టు మండలం లక్ష్మీపురం పంచాయితీ కెందుగూడ గ్రామస్తులు గిరినాధునికి గోడు వెళ్లవిచ్చుకుంటున్నారు. నీటి ఎద్దడి నెలకొంది.దీంతో తాగునీరు లేక అక్కడి గిరిజనులు అల్లాడుతున్నారు.నిత్యం ఆ గ్రామ గిరిజనులకు నీటి కష్టాలు తప్పడం లేదు. కెందుగూడ గ్రామంలో 132మంది గిరిజనులు జీవనం సాగిస్తున్నారు.వారి దాహార్తిని తీర్చేందుకు గాను గతంలో గ్రావిటీ స్కీం ద్వారా సమీప కొండ చెలమ నుంచి పైపు లైన్ కనెక్షన్ ద్వారా గ్రామానికి నీటి సరఫరా జరిగేది.అలాగే ఓ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో సైతం గ్రామంలో బోరు ఏర్పాటు చేసి మోటార్ పైపు లైన్ల ద్వారా నీటి సరఫరా జరుగుతుండేది.అయితే వేసవికాలం కావడం ఎండ తీవ్రత



అధికంగా ఉండటంతో భూగర్భజలాలు పూర్తిగా అడుగంటిపోయి గ్రావిటీ నీటి సరఫరా నిలిచిపోయాయి.అలాగే స్వచ్ఛంద సంస్థ ఏర్పాటు చేసిన బోరు సైతం పూర్తిగా అడుగంటిపోయాయి. దీంతో మంచినీటి బోరు నుంచి చుక్క నీరు రావడం లేదు.బోరు నుంచి వస్తున్నా కొద్దిగొప్ప నీరు ఎరుపు రంగుగా మారిపోయిన పరిస్థితి ఏర్పడింది.ఎరుపు రంగుగా మారిన కలుషితమైన నీటిని తాగి అనేక మంది అనారోగ్యాల పాలవుతున్నారు.ఎటువంటి గత్యంతరం లేక మత్స్యగెడ్డ ప్రవాహిత నీటి పైనే వారు ఆధారపడాల్సిన దుస్థితి ఏర్పడింది. మంచి నీటి బావి ఎండిపోవడంతో కిలోమీటర్ దూరంలో ఉన్న పారే గెడ్డ పాయల నుంచి గ్రామ మహిళలు



సేకరించి తీసుకువస్తున్నారు.పారే గెడ్డ చెలమ నీరు కలుషితం కావడంతో రోగాల బారిన పడుతున్నామని,ఈ సమస్యను పలుమార్లు అధికారులకు విన్నవించినా పట్టించుకోవడం లేదని గ్రామస్తులు వంతాల ప్రసాద్,కిల్లో దొంబ్రు,కిల్లో కౌసల్యలు ఆవేదన వ్యక్తం చేశారు.పార్టీల నేతలు ఎన్నికల వేళలో ఓట్ల కోసమే వస్తున్నారు తప్ప గిరిజన ప్రజల సమస్యలను పరిష్కారం చేయ లేదన్నారు.ఇప్పటికైనా అధికారులు స్పందించి వేసవికాలం ఎండ తీవ్రతను దృష్టిలో పెట్టుకుని తాగునీటి సమస్యను పరిష్కరించాలని కెందుగూడ గ్రామ గిరిజనులు ప్రసాద్,దొంబ్రు,కౌసల్య, గ్రామస్తులు కోరుతున్నారు.

# బీజేపీకి ఓటు వేస్తే రిజర్వేషన్లు రద్దు



■ కాంగ్రెస్ పార్టీతోనే దేశం అభివృద్ధి

■ అన్ని కులాలకు సమానంగా హక్కు కల్పించే పార్టీ కాంగ్రెస్

■ మాజీ మంత్రి ఎ.చంద్రశేఖర్

**జహీరాబాద్,స్నేహిత ఎక్స్ ప్రెస్:** బీజేపీకి ఓటు వేస్తే ఎస్సి, ఎస్టీ,మైనారిటీ,ఓబీసీ రిజర్వేషన్లు రద్దు చేయడం ఖాయమని మాజీ మంత్రి జహీరాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ ఇంచార్జి ఎ.చంద్రశేఖర్ పేర్కొన్నారు. శనివారం సురేష్ షెట్కార్ ఫంగ్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన మాదిగ,మాదిగ ఉప కూలాల దండోరా కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థికి మద్దతుగా జహీరాబాద్ నియోజకవర్గం స్థాయి సభలో ఆయన మాట్లాడుతూ..బీజేపీకి 400 సీట్లు దాటితే మన రిజర్వేషన్లు రద్దు చేయడం ఖాయమని పేర్కొన్నారు. అదేవిదంగా బీజేపీ అధికారంలోకి వస్తే దేశంలో ప్రెసిడెంట్ పాలన పెట్టాలని చూస్తున్నారని వాపోయారు. ఇటీవల మణిపూర్ లో గిరిజన,దళిత మహిళలకు హత్యచారం చేసి సూట్ చేసి చంపితే..ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి,దేశ ప్రధాని కనీసం స్పందించాలేరని ఆగ్రహం చెందారు. బీజేపీకి ప్రజలు ఓటేస్తే ఎస్సి, ఎస్టీ,మైనారిటీ,ఓబీసీ జాతుల బతుకులు రోడ్డు మీదికి వస్తాయని వాపోయారు.రాష్టంలో కెసిఆర్ కు ఎలాగైతే



గద్దె దించారో.. దేశంలో కూడా మోడీకి దించాడానికి రెడీ అయ్యారని 400 సీట్లు వస్తాయని అంటున్న మాటలు ఓట్టి మాటలు అన్నారు. బీజేపీకి 150 సీట్లు దాటే పరిస్థితి లేదని జోష్యం చెప్పారు. కావున జహీరాబాద్ నియోజకవర్గం ప్రజలు కాంగ్రెస్ అభ్యర్థి అయినా సురేష్ కుమార్ షెట్కార్,కు మే 13న జరిగే పోలింగ్ లో భాగంగా హస్తం గుర్తుకు ఓటేసి భారీ మెజారిటీతో గెలుపియాలని విజ్ఞప్తి చేశారు.ఈ సారి కేంద్రంలో కాంగ్రెస్ అధికారంలో రావడం పక్క అనీ ధీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో సురేష్ కుమార్ షెట్కార్,కుమార్తె గిరిజా షెట్కార్,వివధ మండలాల అధ్యక్షులు, కాంగ్రెస్ ముఖ్య నాయకులు,ఎమ్మార్పీఎస్ నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి అభ్యర్థి గోడం నగేశ్‌పై ఫిర్యాదు

■ చర్యలు తీసుకోవాలని ఇసిని కోరిన నేతలు

**హైదరాబాద్,స్నేహిత ఎక్స్ ప్రెస్:** ఆదిలాబాద్ బీజేపీ ఎంపీ అభ్యర్థి గోడం నగేష్ పై ఎన్నికల కమిషన్ కు బిఆర్ఎస్ నేతలు ఫిర్యాదు చేశారు. ఆయనతో పాటు రిటర్నింగ్ అధికారి రాజశ్రీ షాపై సైతం ఫిర్యాదు చేశారు. కేంద్రంలోనే కాదు తెలంగాణలోనూ ఎన్నికల అధికారులు బీజేపీకి సహకరిస్తున్నారని ఆరోపించారు. ఆదిలాబాద్ నుంచి పోటీ చేస్తున్న బీజేపీ ఎంపీ అభ్యర్థి గోడం నగేశ్ ఇటీవల సమర్పించిన ఎన్నికల అఫిడవిట్ లో అన్నీ కాలమ్స్ ఫిలప్ చేయలేదని రిటర్నింగ్ అధికారికి బీఆర్ఎస్ నేతలు ఫిర్యాదు చేశారు. కానీ బీఆర్ఎస్ ఫిర్యాదును రిటర్నింట్ అధికారి పట్టించుకోలేదు అని వారు చెబుతున్నారు. ఈ విషయంపై తెలంగాణ సీఈవో వికాస్ రాజ్ ను బిఆర్ఎస్ నేతలు దాసోజు, ఆశిష్ కలిశారు. ఎన్నికల అఫిడవిట్ లో అన్నీ కాలమ్స్ నింపలేదని గోడ నగేశ్ పై, ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదని రిటర్నింగ్ అధికారిపై వికాస్ రాజ్ ను రాతపూర్వకంగా ఫిర్యాదు చేశారు. ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేసిన అనంతరం దాసోజు శ్రవణ్ మాట్లాడుతూ.. ఎపీ అభ్యర్థి గోడం నగేశ్ పై, రిటర్నింగ్ ఆఫీసర్ పై ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ఎన్నికల కమిషన్ బీజేపీకి అనుకూలంగా ఏకపక్షంగా పనిచేస్తోందని ఆరోపించారు. నగేష్ నామినేషన్ తిరస్కరించడానికి అన్ని ఆధారాలు చూపించినా, ఆర్వో బీజేపీ అభ్యర్థి నామినేషన్ తిరస్కరించలేదని ఫిర్యాదులో పేర్కొన్నారు. వీహెచ్‌పీ నేతలు సీఈవో వికాస్ రాజు కలిశారు. తెలంగాణ మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ పై ఇసికి ఫిర్యాదు చేశారు. హిందువుల మనోభావాలు దెబ్బతినేలా కేసీఆర్ వ్యాఖ్యలు చేస్తున్నారని జాతీయ కార్యవర్గ సభ్యుడు రామరాజు అన్నారు. దేవుని పేరుతో అక్షంతలు ఆశచూపుతూ ఓట్లు వేసుకుంటున్నారన్న కేసీఆర్ వ్యాఖ్యలపై అభ్యంతరం తెలిపింది. అనంతరం వీహెచ్‌పీ సభ్యులు మాట్లాడుతూ.. కేసీఆర్ పై చర్యలు తీసుకోవాలని ఈసీని కోరినట్లు తెలిపారు. కేసీఆర్ ఇక ఎన్నికల ప్రచారంలో కేసీఆర్ పాల్గొనకుండా చర్యలు తీసుకోవాలని కోరినట్లు చెప్పారు.

# పివిని ప్రధానిని చేసిన ఘనత సోనియాదే

■ ఆమెకు అవకాశం వచ్చినా వదులుకున్నారు

■ టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి

**హైదరాబాద్,స్నేహిత ఎక్స్ ప్రెస్:** దివంగత పీవీ నర్సింహారావుని ప్రధానిని చేసింది సోనియాగాంధీనే అని టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి తెలిపారు. ఆనాడు పివిని పిలిచి ప్రధాని చేసిందని గుర్తు చేశారు. సోనియాగాంధీ 22 సంవత్సరాలు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలుగా ఉన్నారని వివరించారు. ప్రధాని కావాలనుకుంటే రెండు సార్లు అయ్యేవారని ఉద్ఘాటించారు. సోనియాగాంధీ ని విమర్శించే నైతిక హక్కు బీజేపీ నాయకులకు లేదన్నారు. కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి స్క్రిప్ట్ లీడర్ అని.. ఆయనకు హిందూ సాంప్రదాయం గురించి ఏమాత్రం తెలియదని జగ్గారెడ్డి అన్నారు. బీజేపీ రాష్ట్రాల అధ్యక్షులు అందరూ డమ్మీలేనని విమర్శించారు. ఎల్కే అద్వానీ భిక్షతోనే నరేంద్ర మోదీ ప్రధాని అయ్యారని చెప్పారు. శనివారం గాంధీ భవన్‌లో జగ్గారెడ్డి మీడియాతో మాట్లాడుతూ... సోనియాగాంధీ, రాహుల్ గాంధీ కుటుంబం దేశ ప్రజల కుటుంబమని తెలిపారు. ఉపాధి హామీ పథకం అంటే గ్రామీణ ప్రాంతాల్లో పేదలకు అక్షయ పాత్ర లాంటిదని చెప్పుకొచ్చారు. గ్రామీణ అభివృద్ధి కోసం యూపీఏ చైర్మన్ సోనియా గాంధీ ఉపాధి హామీ పథకాన్ని తీసుకొచ్చారని గుర్తుచేశారు.మోదీ అధికారంలోకి వచ్చిన తర్వాత అడ్డమైన కండీషన్లు పెట్టి ఈ పథకాన్ని రద్దు చేయాలని చూస్తున్నారని ధ్వజమెత్తారు. మోదీ నిరుపేదలకు శాపంగా మారారని మండిపడ్డారు. బీఆర్ఎస్ నేతలు కేసీఆర్, కేటీఆర్ ఓడిపోయామన్న ఫ్రస్టేషన్‌లో ఉన్నారన్నారు. కేటీఆర్ వ్యాఖ్యలను పార్లమెంట్ ఎన్నికల్లో ఎవరూ పట్టించుకోరన్నారు. కాంగ్రెస్‌లో స్వేచ్ఛ ఉందన్నారు. బీఆర్ఎస్ బీజేపీలోని నేతలకు స్వేచ్ఛ ఉండదని జగ్గారెడ్డి పేర్కొన్నారు.


# లోకసభ ఎన్నికల్లో తొలి అంకం పూర్తి

■ ఎన్నికల ఏర్పాట్లపై అధికారుల దృష్టి

**నిజామాబాద్,స్నేహిత ఎక్స్ ప్రెస్:** లోకసభ ఎన్నికల్లో తొలి అంకం పూర్తయింది. నామినేషన్ల స్వీకరణ, పరిశీలన శుక్రవారంతో ముగిసింది. దీంతో ఎన్నికల నిర్వహణ, పోలింగ స్టేషన్లు, అధికారులకు బాధ్యతలపై అధికారులు కసరత్తు మొదలు పెట్టారు. ఇప్పటికే అధికారులు ఓటర్ల జాబితాలను సిద్ధం చేశారు. ఇకపోతే వచ్చేనెల 13న జరిగే ఎన్నికల కోసం అధికారులు రంగం సిద్ధం చేశారు. ఓటు హక్కు అమూల్యమైనదని, దానిని తప్పకుండా వినియోగించుకోవాలని అధికారులు అన్నారు. ఈ మేరకు ఇప్పటికే పలు పోలింగ్ స్టేషన్లను సందర్శించారు. ఇంటింటికీ ఓటరు సమాచార స్లిప్పులను అందజేయాలని బీఎల్‌వోలను ఆదేశించారు. ప్రజలు స్వేచ్ఛగా ఓటుహక్కు వినియోగించుకోవాలన్నారు. సరిహద్దుల్లో తనిఖీలు ముమ్మరం చేశారు. సిబ్బందికి సూచనలు చేశారు. మహారాష్ట్ర నుంచి అక్రమంగా మద్యం, డబ్బు వంటివి తరలకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఇకపోతే నిజామాబాద్ లోక్‌సభకు దాఖలైన దరఖాస్తుల్లో పది మందివి తిరస్కరణకు గురికాగా, 32 మంది బరిలో ఉన్నారు. నిజామాబాద్ లోక్‌సభ స్థానానికి దాఖలైన 90 నామినేషన్లలో 10 తిరస్కరణకు గురయ్యాయి. ఈ నెల 18 నుంచి 25 వరకు స్వీకరించిన నామినేషన్లను శుక్రవారం స్క్రూటినీ చేశారు. కలెక్టరేట్‌లో ఎన్నికల రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ రాజీవ్‌గాంధీ హన్మంతు , సాధారణ ఎన్నికల పరిశీలకురాలు ఎలిస్ వజ్ సమక్షంలో అభ్యర్థులు, పార్టీ ప్రతినిధుల ఎదుట నామినేషన్ల పరిశీలన పక్రియ చేపట్టారు. నిబంధనల ప్రకారం లేని 10 మంది నామినేషన్లను తిరస్కరించినట్లు రిటర్నింగ్ అధికారి ప్రకటించారు. జహీరాబాద్‌లో 18 నామినేషన్లు తిరస్కరణకు గురికాగా, 26 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నారు. నామినేషన్ల ఉపసంహరణకు ఈ నెల 29 వరకు గడువు ఉంది. మే 13న పోలింగ్ జరుగనుండగా, ప్రధాన పార్టీలు ప్రచారంపై దృష్టి సారించాయి. అందరి కంటే ముందే బరిలోకి దిగిన బీఆర్ఎస్.. గెలుపే లక్ష్యంగా ప్రచారంలో దూసుకెళ్తున్నది. పార్టీ నాయకులు, కేడర్‌ను సమన్వయం చేసుకుంటూ ప్రజల్లోకి వెళ్తున్నది. అభ్యర్థులు మిర్యాల్‌కర్ జయప్రకాశ్, పోతు అశోక్, బేగరి పోషం, మీసాల శ్రీనివాస్‌రావు, మొహమ్మద్ జమీల్, ఎండీ షాహెద్‌ఖాన్, కొండూరు గంగాధర్, పాణిగంటి రజితావాణి, చెంచుల అశోక్, వి.మహాతేజ దాఖలు చేసిన నామినేషన్లు చెల్లుబాటు కాలేదని కలెక్టర్ తెలిపారు. స్క్రూటినీ పక్రియలో అదనపు కలెక్టర్ అంకిత్, నగరపాలక సంస్థ కమిషనర్ మకరంద్, సహాయ రిటర్నింగ్ అధికారులు పాల్గొన్నారు. జహీరాబాద్ స్థానానికి దాఖలైన నామినేషన్లను సంగారెడ్డి కలెక్టరేట్‌లో రిటర్నింగ్ అధికారి వల్లూరు క్రాంతి పరిశీలించారు. సాధారణ ఎన్నికల పరిశీలకుడు గోపాల్ జీ తివారీ, అదనపు కలెక్టర్ చంద్రశేఖర్, ఆయా పార్టీల ప్రతినిధులు, స్వతంత్ర అభ్యర్థుల సమక్షంలో నామినేషన్లను పరిశీలించారు. ఈనెల 18 నుంచి 25వ తేదీ వరకు స్వీకరించిన నామినేషన్ల పక్రియలో భాగంగా 40 మంది అభ్యర్థులు 68 నామినేషన్లు దాఖలు చేశారు. ఆయా నామినేషన్లను పరిశీలించగా, వివిధ కారణాలతో 14 మంది అభ్యర్థు లు, 18 నామినేషన్లు తిరస్కరించినట్టు కలెక్టర్ తెలిపారు.

# ఇవిఎంలపై సుప్రీం తీర్పు శిరోధార్యం !

ఎలక్ట్రానిక్ ఓటింగ్ మెషీన్ ఇవీఎంలపై పలు సందర్భాల్లో విపక్షాలు అనుమానాలు వ్యక్తం చేస్తూనే ఉన్నారు. ఇవి ట్యాంపరింగ్ అవుతున్నాయని పదేపదే ఆరోపిస్తున్నారు. ఈ ఆరోపణలపై ఎన్నికల సంఘం కూడా పలు సందర్భాల్లో అనుమానాలు నివృత్తి చేసింది. టెక్నీషియన్ల సమక్షంలో వాటి పనితీరును ప్రదర్శించింది. 140కోట్ల జనాభా వున్న భారత్‌లో ఎలక్ట్రానిక్ ఓటింగ్ వల్ల ప్రజాస్వామ్యం బలపడిందే తప్ప వెనకడగు వేయలేదు. గతంలో పదేళ్ల పాటు అదికారం వెలగబెట్టిన కాంగ్రెస్ హయాంలో కూడా ఇవిఎంల ద్వారానే ఓటింగ్ జరిగింది. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది. కానీ ఈ మధ్యే మోడీ అధికారంలోకి రావడం తో ఈ అనుమానాలు కావాలని రేకెత్తిస్తున్నారు. మోడీ పోటీచేసిన 2014లో అధికారంలో ఉన్నది కాంగ్రెస్ ప్రభుత్వమే అన్నది మరచిపోరాదు. 2019లో మాత్రమే మోడీ తన అధికారం ఉండగా మళ్లీ గగెలుపొందారు. ఇవిఎంలపై ఇలా అనుమానాలు వ్యక్తం చేయడం ద్వారా కొందరు తమ సంకుచిత రాజకీయాలను ప్రదర్శించారు. అలాగే మళ్లీ బ్యాలెట్ పద్దతిలో ఎన్నికలు నిర్వహించాలని కొందరు వితండవాదం చేస్తున్నారు. బ్యాలెట్ బాక్సులు ఎత్తుకెళ్లడం, ఇంకు పోయడాలు,దాడులు చేయడం, వాహనాలను దారిమళ్లించడం వంటి ఎన్నో సంఘటనలు చూశాం. ఈ క్రమంలో సుప్రీం కోర్టు ఇచ్చిన తాజా తీర్పు రాజకీయ పార్టీలకు కనువిప్పు కావాలి. ఇవిఎంలలో నమోదైన ఓట్లన్నింటినీ వీవీప్యాట్ స్లిప్పులతో నూటికి నూరుశాతం సరిపోల్చిన తరువాతే విజేతలను నిర్ణయించాలంటూ దాఖలైన పిటిషన్లను శుక్రవారం సుప్రీంకోర్టు కొట్టి వేసింది. రెండురోజుల పాటు విచారణ జరిపి, సరిగ్గా తొలిదశ పోలింగ్ ముందురోజున తీర్పును రిజర్వు చేసిన ఇద్దరు న్యాయమూర్తులూ పదిరోజుల్లోనే దానిని ప్రకటించడం ద్వారా వారు ఈ కేసుకు ప్రాధాన్యానికి ఇచ్చి దేశ గౌరవాన్ని నిలిపారనే చెప్పాలి. అదే సందర్భంలో ఇలాంటి కేసులు వేసే వారికి కూడా హెచ్చరిక చేశారు.



ఈవీఎంలమీద నిరసన ప్రదర్శనలు, చర్చాకార్యక్రమాలు జరుగుతుం డటం, ఎన్నికల సంఘాన్ని ఉద్దేశించి ప్రముఖులు లేఖలు రాయడం వంటి పరిణామాల నేపథ్యంలో పిటిషన్ల విచారణ, తీర్పు ప్రకటన త్వరితంగా రావడం అత్యవశ్యకమని సర్వోన్నత న్యాయస్థానం భావించి ఉంటుంది. లోక్‌సభ ఎన్నికలు జరుగుతున్న వేళ 'ఈవీఎం–వీవీప్యాట్ల లెక్కింపు'నకు సంబంధించి సుప్రీంకోర్టు కీలక తీర్పు వెలువరించింది. ఎలక్ట్రానిక్ ఓటింగ్ మెషీన్ లలో పోలైన అన్ని ఓట్లను మొత్తం వీవీప్యాట్ల స్లిప్పులతో అంటే స్లిప్పులతో సరిపోల్చాలంటూ దాఖలైన అన్ని పిటిషన్లను సుప్రీంకోర్టు కొట్టేసింది. బ్యాలెట్ పద్ధతిలోనే మళ్లీ ఎన్నికలు నిర్వహించాలని కోరుతూ దాఖలైన మరో పిటిషన్‌ను కూడా న్యాయస్థానం తోసిపుచ్చింది.

ఈ మేరకు జస్టిస్ సంజీవ్ ఖన్నా, జస్టిస్ దీపాంకర్ దత్తాతో కూడిన ద్విసభ్య ధర్మాసనం శుక్రవారం తీర్పును వెలువరించింది. వివి ప్యాట్ల లెక్కింపు అంటే ఓ రకంగా బ్యాలెట్ లెక్కింపు లాంటిదనే గుర్తించాలి. ఇవీఎంలతో వీవీప్యాట్ స్లిప్పులన్నింటినీ పోల్చి చూడాల్సిన పని లేదు. స్లిప్పులను తీసుకుని ఓటరు మరో బాక్స్‌లో వేయాల్సిన అవసరం కూడా లేదని ధర్మాసనం స్పష్టం చేసింది. ప్రొటోకాల్స్, సాంకేతికంగా ఈవీఎంల పనితీరు తదితర అంశాలను క్షుణ్నంగా పరిశీలించి.. అధికారులను అడిగి అన్ని వివరాలను తెలుసుకున్నాకే ఈ తీర్పు చెప్తున్నామని న్యాయమూర్తులు ప్రకటించారు. ఇవీఎంలతో వీవీప్యాట్ స్లిప్పులను వందశాతం సరిపోల్చాలని వచ్చిన పిటిషన్లు సరికాదని ధర్మాసనం తేల్చింది. అయితే ఇవీఎంలలో ఎన్నికల గుర్తులను లోడ్ చేశాక ఆ యూనిట్‌ను సీల్ చేయాలి. అనంతరం వీటిని కంటైనర్లలో భద్రంగా పెట్టాలి. పలితాలు వెలువడిన కనీసం 45 రోజుల వరకు ఈవీఎంలతో పాటు, వీవీప్యాట్లను స్ట్రాంగ్ రూమ్‌లలో భద్రపర్చాలని ఇసిని ఆదేశించడం గమనార్హం. ఎన్నికల్లో రెండు, మూడు స్థానాల్లో నిలిచిన అభ్యర్థులు ఈవీఎంలపై అనుమానాలు వ్యక్తం చేస్తే, వాటిని తనిఖీ చేసుకోవచ్చని కూడా సూచించింది. ఇవీఎంలలోని మైక్రోకంట్రోలర్‌లో బర్న్ చేసిన మెమొరీని ఈవీఎం తయారీదారులైన ఇంజినీర్ల సాయంతో అభ్యర్థులు ఈ తనిఖీలు నిర్వహించుకోవచ్చన్న వెసులబాటును కూడా సుప్రీం ధర్మాసనం కల్పించింది. కంట్రోల్ యూనిట్‌లోని 5 శాతం ఈవీఎంలను, వీవీప్యాట్లను సరిపోల్చుకొని ఈ విధంగా తనిఖీ చేయించుకోవచ్చని తెలిపింది. ఇలాంటి తీర్పుతో మన ప్రజాస్వామ్యం మరింత బలపడిందనే చెప్పాలి. ఇవిఎంలతో కర్నాటక, తెలంగాణల్లో అధికారం దక్కించు కున్న కాంగ్రెస్ అగ్రనేతలు ఇప్పుడు దీనికి సమాదానం చెప్పాలి. అక్కడా ట్యాంపరింగ్ జరిగిందని ఆరోపించాల్సి ఉంటుందా అన్నది చెప్పాలి. ఈవీఎం వ్యవస్థమీద న్యాయమూర్తులు అపరిమిత విశ్వాసాన్ని వెలిబుచ్చారు. ఇద్దరు న్యాయమూర్తులు వేర్వేరు తీర్పుల్లో ఏకాభిప్రాయాన్ని ప్రకటించడం మరీ విశేషం. పిటిషన్‌దారులు వెలిబుచ్చిన అన్ని అభ్యంతరాలు, అనుమానాలు, చేసుకున్న విన్నపాలు అన్నింటినీ కొట్టివేస్తూ తీవ్రమైన వ్యాఖ్యలు చేయగం గమనార్హం. బ్యాలెట్ పేపర్ వాడిన రోజుల్లో దేశం ఎన్నో సమస్యలు ఎదుర్కొన్నది. బూత్‌ల స్వాధీనం, బ్యాలెట్ పత్రాలను నాశనం చేయడం వంటివి చాలా జరిగాయి. ఈవీఎంలు వచ్చిన తరువాత ఆ తరహా అక్రమాలకు పూర్తిగా తెరపడింది. అంతమాత్రాన ఈవీఎంలను ఎంతమాత్రం అనుమానించకూడదని ఏమీ లేదు. వాటిని ట్యాంపర్ చేయవచ్చునన్న వాదనలు, ప్రదర్శనలు జరుగుతున్నప్పుడల్లా ఎన్నికల సంఘం ఖండిస్తూ వస్తున్నది. గుడ్డిగా ఒక వ్యవస్థను అనుమానించడం సరైనది కాదని న్యాయమూర్తులు అన్నారు. సాంకేతిక అంశాలను, నమోదైన డేటాను పరిశీలించిన తరువాత ఈవీఎంలపై అనుమానాలు సహేతుకమైనవి కావని నిర్ధారణకు వచ్చినట్టుగా న్యాయమూర్తులు ప్రకటించారు. కొందరు స్వార్థపరశక్తులు ఈ దేశం సాధించిన విజయాలను తక్కువ చేయాలని చూస్తున్నారని, అభివృద్ధిని బలహీనపరచేందుకు ప్రయత్నిస్తున్నారని, అటువంటి ప్రయత్నాలను మొగ్గలోనే తుంచేయాలని ఒక న్యాయమూర్తి ఆగ్రహించారు. 97కోట్ల మంది ఓటర్లున్న దేశంలో నూరుశాతం పేపర్‌స్లిప్పులను సరిపోల్చడం అసాధ్యం. ఇలాంటి పరిస్థితుల్లో అనుమానాలు పక్కన పెట్టి, వాటిని నివృత్తి చేసుకోవాలన్న సుప్రీం ధర్మాసనం సూచనలు శిరోధార్యం.

# ప్రచారంలో కారు జోరు..

- గెలుపు లక్ష్యంగా అప్రమత్తం అయిన నేతలు
- రైతులే ఎజెండగా ప్రణాళికా బద్ధంగా ప్రచారం

**నిజామాబాద్, స్నేహిత ఎక్స్‌ప్రెస్:** లోక్‌సభ ఎన్నికల్లో సత్తా చాటేందుకు బీఆర్ఎస్ ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగుతున్నది. అసెంబ్లీలో ఓటమితో ఇప్పుడు పార్లమెంటు ఎన్నికల్లో సత్తా చాటాలని చూస్తోంది. నిజామాబాద్, జహీరాబాద్ స్థానాల్లో గెలుపే లక్ష్యంగా ప్రచార పర్వంలో దూసుకెళ్తున్నది. పార్టీ అభ్యర్థులు బాజిరెడ్డి గోవర్ధన్, గాలి అనిల్ కుమార్ క్షేత్ర స్థాయిలో విస్తృతంగా పర్యటిస్తున్నారు. కార్యకర్తలతో పాటు ప్రజలను కలుస్తూ ఓట్లు అభ్యర్థిస్తున్నారు. నిజామాబాద్‌లో మాజీ మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు జీవన్‌రెడ్డి, బిగాల గణెళిశ్‌గుప్తా, పార్టీ ముఖ్య నేతలు ప్రచార బాధ్యతలు చేపట్టారు. అటు జహీరాబాద్ లోక్‌సభ పరిధిలో మాజీ స్పీకర్ పోచారం శ్రీనివాసరెడ్డి, మాజీ ఎమ్మెల్యే హన్మంత్ షిండే, జాజాల సురేందర్, గంప గోవర్ధన్ తదితరులు పార్టీ శ్రేణులను సమన్వయం చేస్తూ పకడ్బందీగా ప్రచారం చేస్తున్నారు. మరోవైపు, ప్రత్యర్థి పార్టీల ప్రచారానికి దీటుగా ప్రచారం చేస్తున్నా బీజేపీ అభ్యర్థి, సిట్టింగ్ ఎంపీ ధర్మపురి అర్వింద్‌పై విమర్శలు ఐదు రోజుల్లో పసుపుబోర్డు తెస్తానని బాండు రాసిచ్చి ఐదేండ్ల పాటు మోసం చేశారన్న ఆగ్రహం రైతుల్లో వ్యక్తమవుతున్నది. ఇక జగిత్యాల జిల్లాకు చెందిన కాంగ్రెస్ అభ్యర్థి జీవన్‌రెడ్డికి నిజామాబాద్ జిల్లా నాయకుల నుంచి పూర్తి స్థాయి సహకారం అందడం లేదని పార్టీ వర్గాలే పేర్కొంటున్నాయి. అందుకే ప్రచారం ముమ్మరం చేయలేక పోతున్నారనే వాదన వినిపిస్తున్నది. బిఆర్ఎస్ అధికారంలో ఉండగా కేసీఆర్ నిర్మించిన ప్రాజెక్టులు, అమలు చేస్తున్న సంక్షేమ పథకాలతో రైతు ఆత్మహత్యలు లేని రాష్ట్రంగా తెలంగాణ అవతరించిందని ఎమ్మెల్యే వేముల ప్రశాంతరెడ్డి అన్నారు. అయితే రైతులను ఆదుకోవడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలం అయ్యిందన్నారు. తెలంగాణ దేశానికి అన్నం పెట్టే అన్నపూర్ణగా మారిందని అన్నారు. ఇది గమనించి తమ పీఠాలకు ఎసరు వస్తుందనే కాంగ్రెస్, బిజెపిల నేతలు ఇష్టం వచ్చినట్లుగా హామీలు ఇచ్చి మాట్లాడుతున్నారని అన్నారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలు వీరికి గుణపాఠం చెప్పడం ఖాయమన్నారు. రానున్న రోజుల్లో బిఆర్ఎస్ పూర్తి ఆధిపత్యంలోకి వస్తుందని అన్నారు. తెలంగాణలో పదేళ్ల నాటికి, నేడు ఉన్న పరిస్థితులను ప్రజలు గమనించాలన్నారు. ప్రజల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్న కేసీఆర్ వెంట ప్రజలు నిలువాలన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత జరిగిన అభివృద్ధి, సంక్షేమ ఫలాలు కళ్లముందు కనిపిస్తున్నాయని అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే అంధకారం అవుతుందని నాటి పాలకులు చెప్పారని గుర్తు చేశారు. వ్యవసాయానికి ఉచితంగా 24గంటలపాటు విద్యుత్ ఇచ్చిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. కేసీఆర్ కాళేశ్వరం నిర్మించి లక్షలాది ఎకరాలకు సాగునీరు



అందిస్తే ఇప్పుడు దానిని పడావు పెట్టారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అరచేతిలో వైకుంఠం చూపుతోందన్నారు. గతంలో కాంగ్రెస్ చేయలేని అభివృద్ధి ఇప్పుడు ఎట్ల చేస్తదో ప్రజలు ప్రశ్నించాలన్నారు. అన్ని వర్గాల ప్రజలకు న్యాయం చేస్తున్న బీఆర్ఎస్ కు అండగా ఉండాలన్నారు.



# జ్ఞానంతోనే ప్రతిభ ఇనుమడిస్తుంది !

వీలైనంత వరకు జ్ఞానాన్ని సముపార్జించాలి. అది మనవరకే కాకుండా నలుగురితో పంచుకోవాలి. మన జ్ఞానం అందరికీ ఉపయోగ పడాలి. అప్పడే మన ప్రతిభ ఇనుమడిస్తుంది. ఎందుకంటే మనం సాధించాలనుకొన్న కార్యంలో సన్నిహితులు మనకు సహాయం చేస్తారు. అప్పడు మన సాధన సులువవుతుంది. నువ్వు ఈ కార్యం సాధించగలవు అంటూ హితులు, మిత్రులు, సహచరులు ధైర్యం చెబితేనే హనుమ సముద్రం దాటి లంకకు చేరి కార్యం సాధించుకొని వచ్చి 'చూశాను సీతను' అనగలిగాడు. మనం ఏదైనా గొప్ప కార్యాన్ని తలపెట్టి పూర్తి చేయాలనుకొంటే మనకో మంచి స్నేహితుడు ఉండాలి. అతడు విమర్శకుడు, మార్గదర్శకుడైతే ఎన్నో మంచి మాటలను ఉపదేశిస్తాడు. అప్పడు మనం అనుకొన్న సాధన సఫలమై తీరుతుంది. మనందరిలో ప్రత్యేకత ఉంది. కానీ, దాన్ని కనిపెట్టే తీరిక ఓపిక ఉంటే ఏది సాధించడంలోనైనా మనలో ప్రాజ్ఞత వికసిస్తుంది. సూర్యవంశానికి చెందిన భగీరథుడు సగరుడి వారసులకు ఉత్తమ గతులను కలగజేసేందుకు దివిజ గంగను భువికి తెచ్చే మహా ప్రయత్నం చేశాడు. ఈ సాధననే భగీరథ సాధన అన్నారు. ప్రతి మనిషీ అద్భుతంగా జీవించాలని ఆదిశంకరాచార్యులు తరచూ అనేవారట. అలా బతికితే ప్రతి రోజూ సాధనకు మనసు ఉరకలు వేస్తుంది. రాబోయే రోజులన్నీ ఆశాజ్యోతులవుతాయి. ఆదిశంకరులు దేశాన్ని మొత్తం కాలినడకన పర్యటించి తాను తలపెట్టినట్లు నాలుగు పీఠాలను నెలకొల్పగలిగారు. పాశ్చాత్య పురాణాల్లోని నాయకులు కండబలం కలవారు. మన భారతీయ ఇతిహాసాల్లో ధీరులు నైతికంగా ధార్మికంగా బలవంతులు. కండబలం కంటే గుండెబలం మనోబలం శక్తిమంతమైనవి. ఇలాంటి సాధకులే రామాయణ మహాభారత వీర గాథలకు కారకులు.

# ప్రచారంలో పురందేశ్వరి దూకుడు

- ఎన్టీఆర్ తనయగా అన్నివర్గాల నుంచి మద్దతు
- బిజెపికి అనుకూలంగా మారుతున్న సమీకరణాలు


**రాజమండ్రి, స్నేహిత ఎక్స్‌ప్రెస్:** ప్రచారంలో పురందేశ్వరి దూకుడు ప్రదర్శిస్తున్నారు. ఎన్టీఆర్ తనయగా అన్నివర్గాల నుంచి మద్దతు దక్కుతోంది. బిజెపికి అనుకూలంగా మారుతున్న సమీకరణాలు మారుతు న్నాయి. మోడీ నినాదం కూడా బాగా కలసి వస్తోంది. రాజమండ్రి సీటులో ఇప్పుడు ఎన్టీఆర్ తనయ పురంధేశ్వరి దూసుకుపోతోంది. 'తూర్పు' ఆడబడుచుగా సార్వత్రిక ఎన్నికల్లో రాజమహేంద్రవరం పార్లమెంట్ బరిలో బీజేపీ తరపున అడుగుపెట్టారు. గోదావరి తీరంతో ఎన్టీఆర్‌కి ఉన్న అనుబంధం.. తూర్పుగోదావరి జిల్లాలో కమలానికి ఉన్న ఆదరణ కలగలిపి ఆమె విజయం నల్లేరుపై నడకేననే ధీమా వ్యక్తమవుతోంది. ఆ కుటుంబాన్ని వర్గవర్ణాలకు అతీతంగా అభిమానించే వాళ్లకు కొదువ లేకపోవడం.. మూడు పార్టీల పొత్తుతో వచ్చిన జోరు ఆ ధీమాకు కారణం కావచ్చు. దీంతో కులమతాలకతీతంగా రాజమహేంద్రి ఎన్టీఆర్ కూతురికి స్వాగతం పలుకుతోంది. జిల్లాలోని బీజేపీలో ఏదో తెలియని నైరాశ్యం అలముకుందనే ఆరోపణలు ఉన్నాయి. దీంతో జిల్లాలోని పార్టీలో వర్గపోరు నెలకొంది. ఇప్పటికి రెండు మూడు వర్గాలుగా చీలిపోయి ఎవరి తీరు వారిదే అనే చందంగా పార్టీ ఉంది. అందరినీ ఓ దారికి తీసుకు రావడం ఇప్పుడు పురందేశ్వరి ముందున్న పెద్ద సవాల్. ఇదిలా ఉండగా ఎన్టీఆర్ కుటుంబానికి అన్ని వర్గాల్లోనూ అభిమానులు పెద్ద సంఖ్యలో ఉండడం ఆమెకు అధిక శాతం కలిసొచ్చే అంశంగా చెప్పుకోవచ్చు. 1998లో గిరజాల వెంకటస్వామినాయుడు, తర్వాత ఎస్‌పీబీకే సత్యనారాయణను ఇక్కడి ప్రజలు పార్లమెంట్‌కి పంపించారు. సత్యనారాయణ కేంద్ర మంత్రిగా కూడా సేవలందించారు. 2014లో ఆకుల సత్యనారాయణ రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యేగా కమలం గుర్తుపై గెలు పొందారు. 1998లో దగ్గుబాటి వెంకటేశ్వరరావు, కృష్ణంరాజు వంటి హేమాహేమీలు వాజ్‌పేయి ప్రభుత్వ సమయంలో బీజేపీలో చేరారు. కాకినాడలో పెద్ద సంఖ్యలో కవాతు నిర్వహించారు. 1984 నుంచి 2019 వరకూ జరి గిన పది లోక్‌సభ ఎన్నికల్లో జిల్లా నుంచి బీజేపీ రెండు సార్లు ఎంపీలు ఢిల్లీకి వెళ్లారు. ఓసారి రాజమహేంద్రవరం నుంచి కమలం తరపున ఎమ్మెల్యే సారథ్యం వహించారు. పురందేశ్వరికి



రాజకీయంగా తండ్రికి దగ్గ కూతురు అనే పేరుంది. రాజకీయాల్లోకి వచ్చిన తక్కువ సమయంలో ఎన్నో ప్రాధాన్యం ఉన్న పదవులను ఆమె కైవశం చేసు కున్నారు. ఆమె వాక్చాతుర్యం, శ్రమించే తత్వం చూసి ఆయా పార్టీల పెద్దలు కీలకమైన బాధ్యతలు అప్పగించారు. ఏ పార్టీలో ఉన్నా ఆమె తనకంటూ ఓ అస్థిరత సముపార్జించుకున్నారు. 2004లో బాపట్ల నుంచి తొలిసారి లోక్‌సభ సభ్యురాలిగా గెలుపొందారు. 2009లో విశాఖపట్నం నుంచి రెండో సారి ఎంపీగా ఎన్నికై మన్మోహన్ సింగ్ మంత్రివర్గంలో వాణిజ్యం, పరిశ్రమలు, మానవ వనరుల అభివృద్ధిశాఖ సహాయ మంత్రిగా సేవలందిం చారు. 2014లో బీజేపీలో చేరారు. అనతికాలంలోనే మహిళా మోర్చా ప్రధాన ప్రభారిగా, బీజేపీ ఒడిశా ఇన్‌చార్జి, ఇండియన్ ఎయిర్‌లైన్స్ ఇండిపెండెంట్ డైరెక్టర్ తదితర హోదాల్లో పనిచేశారు. 2023 జూలై 4న ఏపీ బీజేపీ అధ్యక్షురాలిగా బాధ్యతలు స్వీకరించారు. ఏపీ బీజేపీలో తొలి మహిళా అధ్యక్షు రాలిగా రికార్డు సాధించారు. . రాజమహేంద్రవరం ఎంపీగా ఆమె గెలిస్తే కేంద్ర ప్రభుత్వం నుంచి అభివృద్ధికి నిధులు సునాయాసంగా తీసుకువచ్చే అవకాశం ఉంది. ఈ ఐదేళ్లలో పారిశ్రామికంగా, పర్యాట కంగా జిల్లా వెనకడుగు వేసిందనడంలో సందేహం లేదు. కేంద్రం నుంచి వచ్చిన నిధులు అంతంత మాత్రమే. పెద్ద ప్రాజెక్టులు కూడా ఏమీ మంజూరు కాలేదు. మరోవైపు ఆమె గతంలో కేంద్ర మానవ వనరుల అభివృద్ధి సహాయ మంత్రిగా పని చేయడంతో యువతకు పెద్ద సంఖ్యలో ఉపాధి అవకాశాలు లభించే అవకాశం ఉందని స్థానిక బిజెపి నేతలు ప్రచారం చేస్తున్నారు. పురందేశ్వరిని రాజమండ్రి నుంచి పార్లమెంట్‌కి కచ్చితంగా పంపిస్తాం అని అంటున్నారు.

స్నేహిత ఎక్స్‌ప్రెస్ తెలుగు దినపత్రిక
Follow: expresstelugudaily
ఆదివారం, హైదరాబాద్
28.04.2024
expresstelugudaily.com

# ఐదేళ్ల పాలన చరిత్రలో నిలుస్తుంది




(మొదటి పేజీ తరువాయి)

ఎన్నికలప్పుడు రంగు రంగుల హామీలతో ముందుకు వచ్చేవారు. కానీ, మేం మేనిఫెస్టోను భగవద్గీత, బైబిల్, ఖురాన్‌గా భావించాం. గత ఐదేళ్లలోనే మేనిఫెస్టోకు ప్రాధాన్యత వచ్చింది. ప్రతీ ప్రభుత్వ కార్యాలయంలో, అధికారి దగ్గర మేనిఫెస్టో ఉంది. రాష్ట్రంలో ప్రతీ ఇంటికి మేనిఫెస్టోను పంపించాం. ఓ ప్రొగ్రెస్ కార్డు మాదిరి ఏం ఏం చేశామన్నది ప్రజలకు ఎప్పటికప్పుడు వివరిస్తూ వచ్చాం. ఈ 58 నెలల్లో పథకాల్ని డోర్ డెలివరీ చేశాం. ఏ నెలలో ఏ పథకాల్ని ఇస్తామో చెప్పి మరీ అమలు చేశామని అన్నారు. 2019లో ఇచ్చిన హామీలను 99 శాతం అమలు చేశాం. 2014లోనూ నాకు బాగా గుర్తుంది. ఆనాడు కూడా చేయగలిగిందే చెప్పాం. అమలు చేసినా, చేయకున్నా.. చంద్రబాబులా హామీలు ఇచ్చేదామని చాలామంది నా మంచి కోసమంటూ చెప్పారు. కానీ, నేను మాత్రం మోసపూరిత హామీల్లో చంద్రబాబుతో పోటీ పడలేకపోయా. చరిత్రలో చరిత్రహీనుడిగా మిగిలిపోకుండా ఉండేందుకు.. చేయగలిగింది మాత్రమే చెప్పా. 2019లో చేయగలిగిందే చెప్పా. చెప్పిందంతా చేసి చూపించి ప్రజలకు దగ్గరకు ఒక హీరోగా వెళ్తున్నా. ఇదీ గత ప్రభుత్వానికి ఈ ప్రభుత్వానికి తేడా. ప్రజలు ఈ తేడా గమనించాలి. నాయకుడిని నమ్మి ప్రజలు ఓటేస్తారు. లీడర్‌షిప్ అంటే చెప్పిన ప్రతీ మాట అమలు చేస్తూ ముందుకు వెళ్లడమేనని అన్నారు. నా పాదయాత్రలో ఎన్నో కష్టాలు చూశాం. చదివించా లని ఉన్నా.. చదివించలేని తల్లుల పరిస్థితిని కళ్లారా చూశా. నేను చూసిన పరిస్థితులకు పరిష్కారం కోసం ఈ 58 నెలల పాలనతో పని చేశా. పేదలకు సంక్షేమం అందించాం. అర్హులను జల్లెడ పట్టి మరీ వెతికి సంక్షేమం అందించాం. ఎమ్మెల్యేలు గడప గడపకు వెళ్లడమూ ఎప్పుడూ జరగలేదన్నారు. ప్రజలు నమ్మి ఓటేస్తే కనీసం ఒక్క హామీ అయినా చంద్రబాబు నాయుడు అమలు చేశారా?. ముఖ్యమైన హామీలతో చంద్రబాబు సంతకం పెట్టి గతంలో ఇదే కూటమి ప్రజలను మోసం చేసింది. రుణమాఫీ, డ్వాక్రా రుణాల పేరుతోనూ చంద్రబాబు మోసం చేశారు. సున్నా వడ్డీని ఎగ్గొట్టారు. సింగపూర్‌ను మించి రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తామన్నారు. ప్రతీ నగరంలోనూ హైటెక్ సిటీ కడతానంటూ అబద్ధాలు చెప్పారు. కనీసం ప్రత్యేక హోదా అంశాన్ని కూడా పట్టించుకోకుండా.. అదేమైనా సంజీవనా? అంటూ వెటకారంగా మాట్లాడారు. సాధ్యంకాని హామీలిచ్చి చంద్రబాబు చేసింది మోసం కాదా? విశ్వసనీయత లేనప్పుడు రాజకీయాలు చేయడం ఎందుకు?. రాజకీయ నాయకుడంటే.. తాను చనిపోయాక ప్రతీ ఇంట్లో తన ఫొటో, పేదవాడి గుండెల్లో మనం ఉండాలనే తాపత్రయం ఉండాలని అన్నారు. మొట్టమొదటిసారిగా సామాజిక న్యాయం అమలు అవుతోంది. సామాజిక న్యాయం మాటల్లో కాదు.. చేతల్లో చూపిస్తున్నాం. చట్టం అమలు చేసి 50 శాతం రిజర్వేషన్లతో నామినేటెడ్ పదవులు ఇచ్చామని అన్నారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీలకు పదవులిచ్చాం. 60 శాతం మంత్రి పదవులు పేద విద్యార్థులు అనర్గళంగా ఆంగ్లంలో మాట్లాడితే మంచి ఉద్యోగాలు వస్తాయి. గ్రామ సచివాలయ వ్యవస్థతో గ్రామ స్వరాజ్యాన్ని సాధ్యం చేసి చూపించాం. పంటల కొనుగోలులో దళారుల వ్యవస్థ లేకుండా చేశామని అన్నారు. మేం ఇచ్చిన హామీలను ఎంతో నిష్టగా అమలు చేశాం. ఎక్కడా లంచాల ప్రస్తావన లేకుండా డీబీటీ ద్వారా సంక్షేమం అందించాం. 2014-19 మధ్య 32 వేల ప్రభుత్వ ఉద్యోగాలు మాత్రమే ఇచ్చారు. గత 58 నెలల్లో 2 లక్షల 31 వేల ఉద్యోగాలిచ్చాం. ఆరోగ్యశ్రీ, సంపూర్ణ పోషణ, ఫీజు రియంబర్స్‌మెంట్, గోరుముద్ద, ఈ పథకాలన్నీ ఆపడం ఎవరి చేత కాదు. జగన్ ఎంతో కష్టపడితేనే ఈ పథకాలు అమలు అవుతున్నాయి. వీటిని ఆపడం, తొలగించడం ఎవరి వల్ల కాదు. చంద్రబాబు చెబుతున్న పథకాలను లక్షా 21 వేల కోట్ల రూపాయలు అవసరం. మనం అమలు చేస్తున్న పథకాలకు ఏడాదికి 29 వేల 100 కోట్లు ఖర్చు చేయాల్సిందే. అంటే.. చంద్రబాబు ఇచ్చిన సూపర్ సిక్స్, సూపర్ 10 హామీలకు మన సంక్షేమ పథకాల కలిపి అమలు అమలు చేయాలంటే కచ్చితంగా అక్షరాల లక్షా 50 వేల కోట్ల రూపాయలకు పైగా ఖర్చు చేయాల్సి ఉంటుంది. మరి ఇది ఎలా సాధ్యం?.. మాట్లాడితే చంద్రబాబు సంపద సృష్టిస్తానంటారు. చంద్రబాబు 14 ఏళ్ల పాలనలో సంపద సృష్టిని పరిశీలిస్తే.. ప్రతీ ఏడాదిలోనూ రెవెన్యూ లోటే కనిపించింది. మరి ఎక్కడ సృష్టించారు? తాను సంపద సృష్టించానని చంద్రబాబు సిగ్గు లేకుండా ఎలా చెప్పుకుంటున్నారు? అని సీఎం జగన్ నిలదీశారు. సమర్ధవంతమైన ఆర్థిక నియంత్రణ కూడా లేదు. 2014-19 చంద్రబాబు పాలనలో అప్పులు భారీగా పెరిగాయి. చంద్రబాబు హయాంలో అప్పులు 21.8 శాతం పెరిగాయి. మా పాలనలో అప్పులు కేవలం 12.13 శాతానికి పరిమితమైంది. రెండేళ్లలో కోవిడ్ పరిస్థితులతో ఆదాయం తగ్గినా సంక్షేమ పథకాలు అమలు చేశాం. చంద్రబాబు హయాంలో 4.47 శాతం జీఎస్ డీపీ ఉంటే మన హయాంలో 4.83 శాతం జీఎస్ డీపీ ఉంది. ట్యాక్స్‌లు వేసి బాదేస్తున్నారని ప్రచారం చేస్తున్నారు. అది కూడా చూద్దాం. చంద్రబాబు హయాంలో పన్నుల భారం 6.57 శాతం అయితే జగన్ హయాంలో 6.35 శాతం. అన్నింటికీ లెక్కలు ఉన్నాయి. జగన్ ఎప్పుడు అబద్దాలు ఆడడు. జగన్ ఎప్పుడూ మోసం చేయడు. పేదలను ప్రేమించి, అభిమానించే విషయంలో మేనిఫెస్టోలో పెట్టినా.. పెట్టకపోయినా జగన్ వేసిన అడుగులు రాష్ట్రంలో ఎవరూ వేయలేరు. అవకాశం, వెసులుబాటు ఏమాత్రం ఉన్నా కూడా జగన్ పేదవాళ్ల కోసం అడుగులు వేస్తాడు. పేదవాళ్లు మంచి చేసే విషయంలో జగన్‌కు ఉన్న ప్రేమ మరెవరికీ ఉండదు.. ఉండబోదు. జగన్‌కు మనసు ఉంది. కల్మషం లేదు. పెన్షన్‌ల విషయంలో అవ్వాతాతల మీద చూపించిన ప్రేమ చరిత్రలో ఎవరూ చూపించలేదని అన్నారు. ఇకపోతే రెండు పేజీలతో కూడిన మేనిఫెస్టోను సీఎం జగన్ విడుదల చేశారు. ఇప్పుడు అమలు చేస్తున్న పథకాల విస్తరణ.. 9 ముఖ్యమైన హామీలతో కూడిన వైఎస్సార్‌సీపీ 2024 మేనిఫెస్టో చదివి వినిపించారు. రెండు విడతల్లో పెన్షన్ రూ.3,500 దాకా పెంపు(2028 జనవరిలో రూ.250, 2029 జనవరిలో రూ.250 పెంచుతాం) 66 లక్షల మందికి పెన్షన్లు ఇస్తున్న రాష్ట్రం దేశంలో ఏపీ తప్ప మరొకటి లేదన్నారు. అమ్మ ఒడి, విద్యాకానుక, మహిళలకు వైఎస్సార్ చేయూత తదితర పథకాల కొనసాగింపు. వైఎస్సార్ చేయూత పథకం 4 విడతల్లో రూ.75 వేల నుంచి రూ. లక్షా 50 వేలకు పెంపు. అమ్మ ఒడి రెండు వేలకు పెంచుతాం. రూ. 17వేలు చేస్తాం. తల్లుల చేతికి రూ.15 వేలు అందిస్తాం అన్నారు. రాబోయే ఐదేళ్లలో వైద్యంపై స్పెషల్ ఫోకస్ పెడతామన్నారు. వైఎస్సార్ కాపు నేస్తం పథకం కొనసాగింపు.. నాలుగు దఫాల్లో రూ.60 వేల నుంచి రూ.లక్షా 20వేలకు పెంచుతామని అన్నారు. నాలుగు దఫాల్లో ఈబీసీ నేస్తం 45 వేల నుంచి లక్షా 5 వేల రూపాయలకు పెంపు. వైస్సార్ రైతు భరోసా రూ.13,500 నుంచి రూ.16 వేలకు పెంపు.. కౌలు రైతులకు కూడా రైతు భరోసా వర్తింపు, మత్స్యకార భరోసా కింద ఐదు విడతల్లో రూ.50 వేలు అందజేత, వైఎస్సార్ సున్నా వడ్డీ కింద రూ.3 లక్షల రుణం, ఆటోలకు ట్యాక్సీలు కొనుగోలు చేసేవారికి వడ్డీ రాయితీ. ఆటోలకు, ట్యాక్సీలకు వచ్చే ఐదేళ్లలో రూ.50 వేలు వాహన మిత్రను ఐదేళ్లలో రూ.50 వేల నుంచి లక్ష రూపాయలకు పెంచుతాం వంటి హామీలను పొందుపర్చారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మేనిఫెస్టో అంటే పవిత్రమైన గ్రంథం. భగవద్గీత, బైబిల్, ఖురాన్‌గా భావించామన్నారు. 58 నెలల కాలంలో హామీలు అమలు చేసిన తీరు చరిత్రలోనే నిలిచిపోతుందన్నారు. మోసపూరిత హామీల్లో చంద్రబాబుతో పోటీ పడలేకపోయా.. చరిత్రలో చరిత్రహీనుడిగా మిగిలిపోకుండా ఉండేందుకు.. చేయగలిగింది మాత్రమే చెప్పా. అది చేసి చూపించి ప్రజలకు దగ్గరకు వెళ్తున్నా అని అన్నారు. 2019 ఎన్నికల సమయంలో నవరత్నాల పేరిట మేనిఫెస్టోను విడుదల చేశామని సీఎం జగన్ అన్నారు. 99 శాతం హామీలు నెరవేర్చామన్నారు. డీబీటీ ద్వారా లబ్ధిదారుల ఖాతాల్లో రూ.2.68 లక్షల కోట్లు జమ చేశామన్నారు. నాన్ డీబీటీ లబ్ధిదారుల ఖాతాల్లో రూ.1.78 లక్షల కోట్లు, అమ్మఒడి పథకం ద్వారా రూ.26,067 కోట్లు, జగనన్న వసతి దీవెన పథకం ద్వారా రూ.12,609 కోట్లు, వైఎస్సార్ భరోసా కోసం రూ.34,378 కోట్లు ఖర్చు చేశామన్నారు. 2019 నాటి టీడీపీ మేనిఫెస్టో కాపీని చూపిస్తూ జగన్ విమర్శల వర్షం కురిపించారు. ఆ మేనిఫెస్టో పాంప్లెట్ లో చంద్రబాబు, పవన్ కల్యాణ్, నరేంద్ర మోదీ ఫొటోలను చూపిస్తూ.. అప్పుడు అదే ముగ్గురితో, ఇప్పుడు అదే ముగ్గురితో కొత్త పాంప్లెట్ ను ముద్రించి పంచుతున్నారని విమర్శించారు. సూపర్ సిక్స్, సూపర్ సెవెన్ అంటూ అలవికాని హామీలను చెబుతూ ప్రజలను మోసం చేయడానికి ప్రయత్నిస్తున్నారని జగన్ మండిపడ్డారు.

# ప్రమాదంలో దేశ ప్రజాస్వామ్య వ్యవస్థ

(మొదటి పేజీ తరువాయి)



ప్రధాని మోదీ రాజ్యాంగ వ్యవస్థలను గుప్పిట్లో పెట్టుకున్నారని కడియం మండిపడ్డారు. దేశంలో ప్రజలకు ఉన్న స్వేచ్ఛా వాతావరణాన్ని లేకుండా చేసే కుట్ర మోదీ చేస్తున్నారని కడియం శ్రీహరి ఆరోపించారు. మేడిగడ్డ కుంగితే కెసిఆర్ బాధ్యతారహితంగా మాట్లాడరని మండిపడ్డారు. కెసిఆర్ కనుసన్నల్లోనే ఫోన్ ట్యాపింగ్ జరిగిందని అన్నారు. హనుమకొండలో తన నివాసంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. 400 సీట్లు గెలవాలని దేశంలోని మీడియా వ్యవస్థను మోదీ తన గుప్పిట్లో పెట్టుకున్నారని పేర్కొన్నారు. ఎన్నికల ప్రసంగంలో హిందువు, ముస్లింలు వేరు, హిందువులు, క్రిష్టియన్లు వేరు అనే విధంగా మోదీ దిగజారి మాట్లాడుతు న్నారని కడియం శ్రీహరి మండిపడ్డారు. రాజ్యాంగాన్ని మారుస్తాం, అంబేద్కర్ సిద్ధాంతాల్ని వాదాన్ని అనగదొక్కుతామనే విధంగా మాట్లాడుతున్నారని శ్రీహరి అన్నారు. ఎన్నికలు దేశానికి పరీక్ష సమయమని రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన భాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. పది సంవత్సరాల పాలనలో దేశంలో దళితులు, ముస్లింలు, క్రిస్టియన్లు, మహిళపై దాడులు పెరిగాయని శ్రీహరి ఆరోపించారు. ఓటు ద్వారా బీజేపీ మతతత్వ వాదాన్ని అడ్డుకోవాలని ఆయన అన్నారు. దేశంలో ఏ వర్గానికి మేలు చేశారో సమగ్ర అభివృద్ధికి చేసిన కార్యక్రమాలు ఏమిటో ప్రజలకు చెప్పాల్సిన అవసరం ఉందన్నారు. దేశంలో విద్యాసంస్థలు, పరిశ్రమలు, ప్రాజెక్టులు అన్ని కాంగ్రెస్ ఏర్పాటు చేయిసినవేనని ఆయన అన్నారు. సంవత్సరానికి 2 కోట్ల ఉద్యోగాలు పది సంవత్సరాలలో 20 కోట్ల ఉద్యగలు ఎక్కడిచ్చారు, ఎవరికిచ్చారో చెప్పాలన్నారు. దేశాన్ని అదానీకి, అంబానీకి తాకట్టు పెడుతున్నారని... పేదల పొట్టగొట్టి అదానీ, అంబానీ పొట్ట నింపారని కడియం శ్రీహరి కీలక వ్యాఖ్యలు చేశారు. ÷లంగాణ ఏర్పాటుకు ప్రధాని మోదీ వ్యతిరేకి అన్నారు. రాష్ట్రంలో ఓట్లు అడిగే నైతిక హక్కు బీజేపీ లేదన్నారు కడియం శ్రీహరి. విభజన చట్టంలో ఉన్న హామీలను అమలు చేయకుండా కక్ష పూరితంగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. కాజీపేటలో రైల్వే కోచ్ ఫ్యాక్టరీ, బయ్యారం ఉక్కు ఫ్యాక్టరీ ఎందుకు ఇవ్వలేదని కేంద్రాన్ని ప్రశ్నించారు. టీఆర్ఎస్ ప్రాంతీయ పార్టీ అని పార్లమెంటు ఎన్నికల్లో ప్రాంతీయ పార్టీలతో పెద్దగా సంబంధాలు ఉన్నాయని జాతీయ పార్టీల మధ్య పోటీ ఉంటుందని కడియం శ్రీహరి అన్నారు. కేసీఆర్ 10 సంవత్సరాలు ముఖ్యమంత్రిగా ఉండి ఏం అభివృద్ధి జరిగిందో సమాధానం చెప్పాలన్నారు. మేడిగడ్డ ప్రాజెక్టు పిల్లర్లు కూలిపోతే కేసిఆర్ తేలికగా తీసుకున్నారని పిల్లర్లు కూలిన తర్వాత నీటిని ఎలా నింపుతారని ఆయన ప్రశ్నించారు. కేసీఆర్ మేడిగడ్డ ప్రాజెక్టు వద్ద కుర్చీలో కూర్చుని నీటిని నింపుతారా అని కడియం శ్రీహరి ఎద్దేవా చేశారు. హరీష్ రావు రాజీనామా ఓ డ్రామా ఆర్టిస్ట్ అని ఆగస్టు 15లోగా రైతు రుణమాఫీ మాఫీ చేస్తే రాజీనామాకు సిద్ధమని చెప్పిన హరీష్ రావు.. ఇప్పుడు రైతు రుణమాఫీ కాకుండా అనేక అంశాలను చేర్చడం సిగ్గుచేటు అన్నారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీ బ్రతకాలంటే బీజేపీకి ఓట్లు పడకుండా చూడాలని ప్రజలకు సూచించారు. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో బలైంది ఎవరు.. కేసీఆర్ ఆదేశాలు లేకుండా ఫోన్ టాపింగ్ జరిగిందా అని కడియం శ్రీహరి ప్రశ్నించారు. మందకృష్ణ మాదిగ పనికిమాలిన ఆరోపణలు చేస్తున్నారని చెప్పారు.

# నవరత్నాల పేరుతో నవ మోసాలు

(మొదటి పేజీ తరువాయి)

అందరం కర్రలు చేతపట్టి రోడ్ల మీదకి రావాలని పిలుపునిచ్చారు. రాతియుగం పోవాలి, స్వర్ణయుగం రావాలని చెప్పారు. ఈ ఎన్నికల్లో తాము అధికారంలోకి వస్తే అభివృద్ధి చేస్తాం.. వైసీపీ అధికారంలోకి వస్తే ఏపీలో మళ్లీ అరాచకం సృష్టిస్తుందని చంద్రబాబు విరుచుకుపడ్డారు. నెల్లూరుపాళెం కూడలిలో 'ప్రజాగళం' భారీ బహిరంగ సభలో సీఎం జగన్, వైసీపీ ప్రభుత్వంపై చంద్రబాబు తీవ్ర విమర్శలు గుప్పించారు. జగన్ నవరత్నాలు.. నవమోసాలు అయ్యాయని దుయ్యబట్టారు. 'గులకరాయితో హత్యాయత్నం చేశానని నాపై నింద వేశారు. కోడి కత్తి కేసులోనూ ఇలాంటి ఆరోపణలే చేశారు. బ్యాండేజ్ తీయకుండా డ్రామాలు చేద్దామని జగన్ అనుకున్నారు. అందరూ హేళన చేయడంతో ఇవాళ బ్యాండేజ్ తీసేశారు. గాయం కపడిందా?' అని చంద్రబాబు ఎద్దేవా చేశారు. ఈ సభలో ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ఆనం రామనారాయణరెడ్డి, ఎన్డీఏ కూటమి పార్టీల నేతలు పాల్గొన్నారు. నెల్లూరుపాళెం కూడలి జనసంద్రంగా మారింది.కూటమి పార్టీల శ్రేణులు, ప్రజలు పెద్ద సంఖ్యలో తరలి వచ్చారు. ఆత్మకూరు పసుపుమయంగా మారింది. ఈ సందర్భంగా చంద్రబాబు ప్రసంగించారు. రాష్ట్రంలో సైకో జగన్, విజయసాయి, పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, సుబ్బారెడ్డి, సజ్జల రామకృష్ణారెడ్డి తప్పించి ఎవరూ బాగుపడలేదన్నారు. ఒక నాయకుడికి పరిపాలన దక్షత ఉండాలన్నారు. సంపద సృష్టించాలి.. కానీ ఇబ్బడి ముబ్బడిగా అప్పులు చేయకూడదని హితవు పలికారు. తెలుగు జాతికి, తెలుగువారికి, రాష్ట్రానికి తీరని ద్రోహం చేసిన వ్యక్తి.. ఈ సైకో జగన్ అని విమర్శించారు. జాబు రావాలంటే బాబు రావాలి, గంజాయి ఉండాలంటే జగన్ ఉండాలన్నారు. చంద్రబాబు




అంటే ఓ బ్రాండ్ అని చెప్పారు. అభివృద్ధి జరిగితే సంపద పెరుగుతుందన్నారు. సంపద పెరిగితే ఆదాయాలు పెరుగుతాయని.. ఆర్థిక వ్యవస్థలో ఇదో రహస్యమని వివరించారు. జగన్ అస్సలు చదువుకున్నారా అని ప్రశ్నించారు. వైసీపీ పాలనలో మన భూములు, ఆస్తులకి రక్షణ లేదన్నారు. బ్రిటీషు కాలం నుంచి వచ్చిన చట్టాలని, రికార్డులని మార్చేశారని చంద్రబాబు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ ఎన్నికల్లో మీరు కొట్టే దెబ్బ అదిరిపోవాలి. సీనియర్ నేత, అనుభవం ఉన్న వ్యక్తి,.. జిల్లాను అభివృద్ధి చేసిన వ్యక్తి ఆనం రామనారాయణరెడ్డి. వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డికి రాజకీయం, డబ్బులు అవసరం లేదు. తాను సంపాదించిన డబ్బు ప్రజల కోసం ఖర్చుపెట్టారు. పోటీకి ఎవరిని పెట్టారో చూశారా? ఆ వ్యక్తిని ఎప్పుడైనా చూశారా? ఏమైనా అభివృద్ధి చేశారా? సోమశిల డ్యాం, కండలేరు డ్యాంని నిర్మించి డెల్టాని సుస్థిరత చేసిన వ్యక్తి ఎన్టీఆర్, టీడీపీ. నెల్లూరు జిల్లాలో బ్రహ్మాండంగా పంటలు పండుతున్నాయంటే, అది ఎన్టీఆర్ పుణ్యం. ఇక్కడో ఎమ్మెల్యే ఉన్నాడు... దోచుకోవడం తప్పించి అభివృద్ధిపై శ్రద్ధ లేదు. మరో మంత్రి ఉన్నాడు... ఆయనకు గనుల మీదే దృష్టి. కరోనా సమయంలో అందరూ ఇళ్లలో ఉంటే... రైతులు కష్టించి పంటలు పండించారు. ధాన్యం అమ్మకాల్లోనూ దోచుకున్నారు. రైతులకు ఏడాదికి రూ.25వేలు ఇస్తాం. వ్యవసాయంలో యాంత్రీకరణ తీసుకొస్తాం. పోలవరంతో పాటు సాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేస్తాం. నదులను అనుసంధానం చేస్తాం' అని చంద్రబాబు హామీ ఇచ్చారు. 'ఇవాళ వైసీపీ మేనిఫెస్టో విడుదల చేస్తే, రైతులకు సంబంధించి ఒక్క పథకం లేదు. మద్యపాన నిషేధం చేస్తానని చేశారా?... మద్యం మీదా దోచుకుంటున్నారా? లేదా? మద్యపాన నిషేధం చేసి ఓట్లు అడుగుతానని అన్నాడు. సిగ్గులేకుండా ఓట్లు అడుగుతున్నాడు. మహిళల తాళిబొట్లు తెంచేశాడు. గులకరాయి డ్రామా బయటపడింది. అందరూ బ్యాండ్లు పెట్టుకుంటున్నారు. గులకరాయితో హత్యాయత్నం చేశారంటారు. కోడికత్తిని గుచ్చారంటారు. బాబాయిని గొడ్డలితో నరికి చంపుతారు. ట్యాంకులో నీళ్లుంటే ట్యాపుల్లో నీళ్లొస్తాయి. రూ.14 లక్షల కోట్లు అప్పు చేశాడు. ఒక్కొక్కరి నెత్తిన రూ.8లక్షల అప్పు పెట్టాడు. ఇసుక, గంజాయి, ఎర్రచందనం, మైనింగ్ కుంభకోణాలు... నాపైన ఎవరైనా కేసులు పెట్టారా? నేను తప్పులు చేశానా? అడ్డొచ్చిన వారిని నరికేస్తారా? ఇప్పుడేమో మేము శత్రువులంటున్నారు. రాజకీయ ప్రత్యర్థులు, వైసీపీకి ఓట్లు వేయని వారు శత్రువులా? మళ్లీ పాత రాష్ట్రం రావాలంటే... గంజాయి, డ్రగ్స్ పోవాలంటే ఈ ఎన్నికల్లో కూటమి గెలవాలి. మెగా డీఎస్సీపై మొదటి సంతకం చేస్తా. పది రోజులు మీరు పనిచేయండి... మీ భవిష్యత్తుకి బంగారు బాటలు వేసే బాధ్యత నేను తీసుకుంటా' అని చంద్రబాబు హామీ ఇచ్చారు.కూటమి ప్రభుత్వం రాగానే అంగన్‌వాడీలు, హోంగార్డులు, ఉపాధ్యాయులకు న్యాయం చేస్తామని తెదేపా అధినేత చంద్రబాబు హామీ ఇచ్చారు. సీఎం జగన్ రూ.14 లక్షల కోట్లు అప్పు చేశారు. పోలవరాన్ని పూర్తి చేస్తానని చెప్పి.. గోదావరిలో కలిపారు.

# 30వేల మంది మహిళల అదృశ్యంపై మాట్లాడరేం

(మొదటి పేజీ తరువాయి)

జిల్లా కాకినాడ రూరల్ నియోజకవర్గంలో నిర్వహించిన ఎన్నికల ప్రచారసభలో ఆయన ప్రసంగించారు. ' ద్వారంపూడి, కన్నబాబుకు నరకం అంటే ఏంటో చూపిస్తాం. వారి అంతు తేల్చేందుకే తూర్పుగోదావరి జిల్లా పిఠాపురం నుంచి పోటీ చేస్తున్నా. జగన్ సీఎంలా కాకుండా ..సారా వ్యాపారిలా మాట్లాడుతున్నారు. కాకినాడ రూరల్ నియోజకవర్గంలో ఎమ్మెల్యే కన్నబాబు అవినీతి పరాకాష్ఠకు చేరింది. రియల్ ఎస్టేట్ వ్యాపారులు లే అవుట్ వేస్తే కన్నబాబుకు ముడుపులు ముట్టజెప్పాల్సిందే. వీళ్ల వేధింపులు తట్టుకోలేక ఓ వైద్యుడు ఆత్మహత్య చేసుకున్నాడు. యువత రౌడీయిజానికి భయపడితే ఎక్కడికి పారిపోతారు. మీలో ధైర్యం కల్పించేందుకే ఇక్కడికి వచ్చా. జగన్‌ను గద్దె దించే వరకు యువత పోరాడాలి. ఐదేళ్లలో రూ.70కోట్లు ట్యాక్స్ కట్టానంటే ఎంత సంపాదించగలనో అర్థం చేసుకోండి. ఇంత డబ్బు సంపాదించి కూడా నేను ఎందుకు రోడ్లపై తిరుగుతున్నానంటే ఈ నేలకోసం కష్టపడే కొంత మంది వ్యక్తుల సమూహం కావాలి. 30 వేల మంది ఆడబిడ్డలు అదృశ్యమైతే ముఖ్యమంత్రి ఈరోజు వరకు ఒక ప్రకటన చేయలేదు. ఇలాంటి దారుణాలు చూసినప్పుడు బాధేస్తోంది. కాకినాడ తీర ప్రాంతంలో ప్రతిసారి పడవలు దగ్ధమవుతున్నాయి. కస్టమ్స్ అధికారులు తనిఖీ చేసి బోటులో గంజాయి ఉందని గుర్తిస్తే చాలు.. స్మగ్లర్లు దాన్ని తగలబెట్టేసి వెళ్లిపోతున్నారు. 16, 17 ఏళ్ల యువత కూడా గంజాయికి బానిసలవుతున్నారు. వైకాపా అరాచకాలకు అడ్డుకట్ట వేస్తేనే సమాజం బాగుపడుతుందని పవన్ కల్యాణ్ అన్నారు.

Printed, Published, Edited & Owned by **Rathod Vinod Kumar**, Printed At Falcon Printing Press, **SNEHITHA PUBLICATIONS** #1-2-201,Shop No 2, Khan Street, Zaheerabad Town,Sangareddy Dist: Pin :502220, State :Telangana, Published at SNEHITHA PUBLICATIONS #1-2-201,Shop No 2, Khan Street, Zaheerabad, 502220, Dist: Sangareddy, T.S., Editor: **Rathod Vinod kumar**, RNI. No. APTEL/2009/29308, Cell: 9550021491,8341021491Mail :expresstelugudaily@gmail.com